# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 08, నవంబర్ 2025 16 పేజీలు




16వ పేజీలో...

## ప్రతి రోజూ గస్తీ నిర్వహించాలి

పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే స్పందించాలి

లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



# కంప్యూటర్ టీచర్ల నియామకానికి.. కసరత్తు

దశలవారీగా నియామకం

రెండు దశాబ్దాల తర్వాత నియమించేలా చర్యలు

విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంచేందుకు దోహదం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానము అవసరమవుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కంప్యూటర్ల ద్వారానే పనులు చక చక సాగుతున్నాయి. ఆన్లైన్ ద్వారా పను లు క్షణంలోనే జరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థి దశ నుండే కంప్యూటర్ పై అవగాహన పెంచుకోవాలి. కాలేజీల్లో విద్యార్థులు కంప్యూటర్ నాలెడ్జి పెంచుకుం టున్నారు. పనుల న్నీ కంప్యూటర్తో ముడిపడి ఉండటంతో శిక్షణ తీసుకోవాల్సిన అవ సరం విద్యార్థులకు ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలోనే సర్కారు బడుల్లో కూడా కంప్యూ టర్ ల్యాబ్స్ లో పని చేసేందుకు టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విద్యా సంవ త్సరం కొంతమంది వచ్చే విద్యా సంవత్సరం మరి కొంతమంది నియ మించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ నే మరోవైపు కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటుంది.

5 అంతకంటే ఎక్కువ కంప్యూటర్లు ఉన్న పాఠశాలలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా పొరుగు సేవల విధానములో కొత్తవారిని కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లుగా నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రెండు దశాబ్దాల తర్వాత వీరి నియామకం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లను కేటాయించారు. ఐదు సంవత్సరాల కాల పరిమితికి కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను

2వ పేజీలో...



2వ పేజీలో...

వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలి

8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలి

# ఇక నుంచి గ్రామ సింహాలకు నో ఎంట్రీ

కొత్తగూడెం, ప్రభాతవార్త: గ్రామ సింహాలు... అన్ని కలిసి ఒక సమూహంగా ఏర్పడి అడ్డొచ్చిన జనాలతో పాటు పశువులపై సైతం దాడికి పాల్పడుతూ అందరిని భయాందోళనకు గురి చేస్తున్న సంఘటనలు ప్రస్తుతం మనం వింటూనే ఉన్నాం. వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుపోతుండడం... దీనికి తోడు అవి విచక్షణ కోల్పోయి జనాలపై తిరగబడి అతి కిరాతకంగా వారిని గాయపరుస్తుండడంతో... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకనుండి గ్రామ సింహాలు విచ్చలవిడిగా రోడ్లపై తిరగకూడదని అదేవిధంగా రోడ్లపై కుక్కలు, పశువులు తిరుగుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటి నియంత్రణ కోసం సంబంధిత అధికారులు సమిష్టి కృషి చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

వీధి కుక్కల దాడిలో గాయపడి ప్రస్తుతం కొంతమంది రాబిస్ వ్యాధి సోకి మరణిస్తుండడంతో సుప్రీంకోర్టు ఈ సంచలన కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా



2వ పేజీలో...

# ఆరంభంలోనే... ఆగమాగం

ఎక్కడబడితే అక్కడ పత్తి దుకాణాలు..!?

ఎవరికి వారే అడ్డగోలు కొనుగోళ్లు ..

చూపించిన స్థలం ఒకచోట..వ్యాపారం మరోచోట ..

ప్రభుత్వం పర్యవేక్షణను కూడా పక్కన పెట్టింది

## కంప్యూటర్ టీచర్ల నియామకానికి కసరత్తు

నియమించారు. పలు కారణాలతో వారిని తొలగించడంతో కంప్యూటర్లు ఆన్ చేసేవారు లేక నిరుపయోగంగా ఉండి ఎందుకు పనికిరాకుండా పోయాయి. తిరిగి రెండు దశాబ్దాల తర్వాత కొత్త వారిని నియమిస్తూ విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జిని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏ ఏ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఉన్నాయి ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయి తదితర వివరాలను విద్యాశాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఆ తర్వాత కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించనున్నారు. ఆయా పాఠశాలల్లో ఎక్కడ కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు అవసరము అధికారులు పరిశీలిస్తున్నారు. త్వరలో తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. నియమించిన ఒక్కొక్క ఇన్స్ట్రక్టర్ కి నెలకు గౌరవ వేతనము 15 వేల రూపాయలు ఇవ్వనున్నారు. సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వేతనం చెల్లిస్తారు. వేసవి సెలవుల్లో వేతనము ఉండదు. సమగ్ర శిక్ష నిధులను ఇందుకు ఉపయోగించనున్నారు. ఈ విద్యా సంవత్సరం కొంతమందిని వచ్చే విద్యా సంవత్సరం మరి కొంతమందిని నియమించి పూర్తిస్థాయిలో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు అందుబాటులో విద్యార్థులకు ఉండేలా కంప్యూటర్ నాలెడ్జ్ ని పెంపొందించేలా కృషి చేస్తున్నారు. కృత్రిమ మేధతో పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని భావించిన విద్యాశాఖ బెంగళూరుకు చెందిన ఏక్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలోని పలు పాఠశాలల్లో అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లెర్నింగ్ ప్రోగ్రామును అమలు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు గణితము సైన్స్ పాఠాలు సమగ్రంగా అర్థమయ్యేందుకు ఆన్లైన్ విధానంలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాన్ అకాడమీ తరగతులను ప్రారంభించారు. జె ఈ ఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్, ఎప్ సెట్, క్లాట్ తదితర ప్రవేశ పరీక్షల కోసం ఫిజిక్స్ వాలా ద్వారా ఆన్లైన్ పాఠాలు అందుబాటులోకి తెచ్చారు. ఇవన్నీ సమర్థంగా అమలు కావాలంటే కంప్యూటర్లపై అవగాహన ఉన్న బోధకులు అవసరం. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు డిజిటల్ టెక్నాలజీ వినియోగించేందుకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు తోడ్పడతారు. వీరి నియామకంతో సర్కారు బడుల్లో ఉన్న గ్రీన్ బోర్డు కమ్ టీవీ గా ఉపయోగించుకునేందుకు వీలున్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను అధికంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. సర్కారు బడుల్లో ప్రత్యేక ఉపాధ్యాయులు లేకపోవడంతో కంప్యూటర్లకు రిపేర్లు వచ్చిన పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. దీంతో కంప్యూటర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. కంప్యూటర్ల పై అవగాహన ఉన్న ఇన్స్ట్రక్టర్లను నియమిస్తే రిపేర్లు వస్తే వెంటనే మరమ్మతులు జరిపించి వినియోగించేలా చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము సర్కారు బడుల్లో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించి కంప్యూటర్ నాలెడ్జ్ ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సమాజంలో ఇతర అంశాలపై అవగాహన లేకపోయినప్పటికీ కంప్యూటర్ పట్ల మాత్రం తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి. ఈ అవగాహనను విద్యార్థి దశలోనే చేసుకోవలసి ఉంటుంది. కొద్ది రోజుల్లో పాఠశాలలకు కంప్యూటర్ ఉపాధ్యాయులు రానున్నారు. సర్కార్ బడుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఆంగ్ల భాష పట్ల పేద విద్యార్థులు సైతం పట్టు సాధిస్తున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. దీంతో సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ఇది ఇలా ఉండగా కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభించి ప్రత్యేకంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్స్ట్రక్టర్లను నియమిస్తే మరింతగా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. హై స్కూల్ స్థాయిలోనే విద్యార్థులు అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు బాగుంటుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు.

## ఇక నుంచి గ్రామ సింహాలకు నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలు తీసుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్రైవ్ అమలుపై 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలని, స్కూల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి.. కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలంటూ సూచనలు చేసింది. నివేదిక అమలుపై అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవు అంటూ హెచ్చరికలు జారీచేసింది.

**8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలి...**

వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే జిల్లా పరిధిలో వీధి కుక్కల సంఖ్య ఎంత ఉంది, ఇప్పుడు వరకు గాయపడిన వారు, చికిత్స పొందుతున్న వారు ఎంతమంది ఉన్నారు, అని వివరాలు కూడా నమోదు చేయనున్నారు. దినకోసం ఆయా శాఖల అధికారులు ఈ స్టేటస్ రిపోర్టును ప్రభుత్వానికి అందజేయనున్నారు. మొత్తం 8 వారాల లోపు అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఈ మేరకు జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాలు, వార్డుల వారిగా వీధి కుక్కల సంఖ్యను లెక్కించనున్నారు.

## నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్. 07**

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజు స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డితో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించి నట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహ పూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయలేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య






కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్స రాలు ఎంబి బిఎస్ విద్యను అభ్య సించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సాధించాలి, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏదైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.

## ధాన్యం కొనుగోలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

తిప్పర్తి నవంబర్ 7 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఆయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17!! తేమతో, తాలు,తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉంటుందని ,అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ఇదే మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలను, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత విధించవద్దని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.



## వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన చేపట్టిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 7.**

శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని, బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపో తుంది వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు. వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు.

## ఎంపిపిఓగా బాధ్యతలు స్వీకరించిన రామకోటిరెడ్డి

తల్లాడ, నవంబర్ 07, (ప్రభాతవార్త)



ఇటీవల గ్రూప్ 2 ఫలితాలలో ఎంపిపిఓగా ఎంపికైన రెడ్డెం రామకోటిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట ఎంపిపిఓగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించగా రామకోటిరెడ్డి ఎంపిక కావడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు రామకోటిరెడ్డిని అభినందించారు.

## రింగ్ రోడ్డులో బోల్తా పడ్డ లారీ



తల్లాడ, నవంబర్ 07, (ప్రభాతవార్త)

తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో సుబాబుల్ దుంపలతో వెళుతున్న లారీ బోల్తా పడింది. నిత్యం రద్దీగా ఉండే రింగ్‌రోడ్ సెంటర్లో ప్రమాదం జరిగినప్పుడు జనం లేకపోగా లారీలో ముగ్గురు ఉన్నా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం పోలీస్‌లకు తెలియడంతో రింగ్ రోడ్డుకు చేరుకుని దుంపలను జేసిబి ద్వారా లారీను లేపి దుంపలను రోడ్డు ప్రక్కన భద్రపరిచారు.

## తల్లాడ పంచాయితీలో వందేమాతరం గీతాలాపన



తల్లాడ, నవంబర్ 07, (ప్రభాతవార్త)

వందే మాతర గీతం 150 సంవత్సరాల పూర్తైన సేపధ్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ బకింగ్ చంద్ర చటర్జీ రూపొందించిన వందేమాతర గీతానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని తొలిసారి చటర్జీ ఆనంద మట్ నవలలో ప్రచురించడం జరిగిందని అదే స్పూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ఈ పాట ప్రాధాన్యతను సంతరించుకుని ప్రతి రోజు పాఠశాలల్లోఆలపించే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, గిర్దావర్ ఖాజా మొహిద్దిన్, సీనియర్ అసిస్టెంట్లు స్టాలిన్, మధుకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, జిపిఓలు పాల్గొన్నారు.

## తాటిపూడి హమాలిలను కలిసిన సిఐటియు సభ్యులు

వైరా టౌన్ నవంబర్ 7 (ప్రభాత వార్త)



వైరా మండలం తాటిపూడి గోడాము ఆమాలీలను ఈ నెల నవంబర్ 16/11/25 న బోడేపూడి భవనంలో జరిగే సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయాలని మాట్లాడిన సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు. తోట నాగేశ్వరరావు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరియు వైరా మండల రూరల్ కన్వినర్ బాజోజు రమణ పాలు గోవటం జరిగింది.

## ఫ్యానుకు ఉరేసుకొని వ్యక్తి మృతి..

సత్తుపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త)

అధికంగా అప్పులు చేసి ఎలా తీర్చాలో మదనపడుతూ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సత్యం పేట గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ఎస్ వీరప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సత్యం పేట గ్రామంలో నివాసం ఉంటున్న షేక్ గౌసిద్దీన్ 34 ఆటో డ్రైవర్ గా జీవిస్తూ ఉన్నాడు. అప్పులు అధికంగా చేయటంతో వాటిని ఎలా తీర్చాలో బాధపడుతూ గురువారం ఉదయం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పట్టంతో బంధువులు హాస్పిటల్కు వైద్య నిమిత్తంతీసుకొస్తుండగామార్గమధ్యంలో చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి షేక్ దస్తగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు.

## కల్లూరు లో 9 అడుగుల కొండచిలువ హతం

కల్లూరు, నవంబర్ 07, (ప్రభాతవా



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు ఆయకట్టు కింద కల చిన్న తూము వద్ద పిట్టల లక్ష్మయ్య తన వరి పొలాన్ని కోపిస్తుండగా పొలంలో 9 అడుగుల భారీ కొండచిలువ ప్రత్యక్షం అవడంతో బీతిల్లిన రైతన్న మరి కొంత మంది రైతులు సాయంతో దానిని దూరంగా వదిలివేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు ప్రతినిత్యం మాకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని, మొన్నటివరకు అకాల వర్షాలతో ఇబ్బంది పడ్డామని, ఇప్పుడు ఈ విధంగా కూడా మాకు ప్రమాదం ఏర్పడి కొద్దిలో తప్పిపోయిందని, కల్లూరు లో తరచుగా కొండచిలువలు ప్రత్యక్షం అవ్వడం జరుగుతుందని తెలిపారు

## అధికారులు బోరు మోటారు రిపేరు చేయరు

కారేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త)



రెండు సంవత్సరాలుగా మోటారు మరమ్మతులకు గురై ఎవరు పట్టించుకోకపోవడంతో నేడు నిరుపయోగంగా మారిన వైనం ఇది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ హరిజనవాడలో ఏర్పాటుచేసిన బోర్ ఎన్నో కుటుంబాలకు నీటిని సరఫరా అందించింది. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఆ బోర్ కు విద్యుత్ మోటార్ ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటుచేసిన విద్యుత్ మోటారు రెండు సంవత్సరాల క్రితం మరమ్మత్తుల గురి అయింది. గ్రామపంచాయతీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. ప్రస్తుతం విద్యుత్ మోటార్కు సుమారు పదివేల రూపాయలు వ్యయం చేస్తే మోటారు పనిచేసి ప్రజలకు నీటి సరఫరా చేసే వీలు కలుగుతుంది. ఈ విషయమై స్థానికులు పలుమార్లు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆ సహనం వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ బోరును అధికారులు పట్టించుకుంటే స్థానిక అవసరాలకు వినియోగపడేఅవకాశం ఉంటుందని కోరుకుంటున్నారు.

## పింజరమడుగులో క్షేత్ర దినోత్సవం



కామేపల్లి,నవంబర్ 7 (ప్రభాతవార్త):

పింజరమడుగు గ్రా మంలో సిద్ది వరి రకం లో క్షేత్ర దినోత్స వం శుక్రవారం నిర్వహించారు.గ్రామ గ్రామం లో నాణ్యమైన విత్తనం (క్యాఎస్ఐవి) లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్‌విశ్వవిద్యాలయం వ్యవ సాయ శాఖ ద్వా రా నిర్వహిస్తున్న కార్యక్రమంలో రైతు భూక్య మోహన్ లాల్ వరంగల్ 44 ( సిద్ది) రకం వరి సాగు చేపట్టడం జరి గింది.ఈ రకం చౌడును,ఉల్లికోడును తట్టుకొనే సన్నగింజ రకం.అన్నం మంచి నాణ్యత కలిగి వానా కాలం సాగుకు అనుకూలమైన రకం.ఈ రకం వరిని సాగు చేస్తున్నం దుకు రైతు హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే వానాకాలంలో ఇతర రైతులకు కూడా విత్తనాలు పంపిణీ చేసి గ్రామంలో భారీగా ఈ రకం సాగు అయే విధంగా రైతులు సన్నద్దం అవుతున్నార ని రైతు తెలియజేశారు.ఈ క్షేత్ర దినోత్స వం కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా.జె. హేమంత్ కుమార్, కెవికె వైరా శాస్త్రవేత్తలు డా.వి.చైతన్య, డా.టి.పావని, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి,లింగాల క్లస్టర్ ఏ ఈ ఓ బి. జగదీశ్వర్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ విద్యుత్ స్తం భాల వైరు ను చోరీ చేసిన దుండగులు

కామేపల్లి, నవంబర్ 7 (ప్రభాతవార్త)



రామకృష్ణాపురం గ్రామ సమీపంలో పంట చేనులో ఉన్న వ్యవసాయ విద్యుత్ స్తంభాల వైర్ ను గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు.ఆర్యే పురం కు చెందిన రైతు ఆంగోత్ లక్ష్మణ్ చేనులో పత్తి,మిర్చి పంటలను సాగు చేస్తున్నారు.అతని వ్యవసాయ బాయి నుండి పంట చేనుకు నీరు పెట్టడానికి విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన పోల్స్ పై ఉన్న తీగను గురువారం రాత్రి దొంగలు దొంగిలించారు.శుక్రవారం ఉద యం పంట చేను కు వెళ్లిన రైతు లక్ష్మణ్ చోరీ జరిగిన విషయాన్ని కొత్త లింగాల విద్యుత్ శాఖ ఏఈ ఎన్.శ్రీనివాసులు కు లిఖితపూర్వకంగా తెలియజేశాడు.దీనిపై విచారణ జరిపి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఏఈ శ్రీనివాసులు తెలిపా రు.కాగా మూడు కరెంటు స్తంభాలకు సంబంధించిన వైరును చోరీ చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షి ం చాలని బిజెపి మండల అధ్యక్షులు జర్పుల రామారావు,రాష్ట్ర నాయకులు భాగం రంగారావు డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత రైతు లక్ష్మణ్ కు న్యాయం చేయాలని అన్నారు.లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానానికి వితరణ

కామేపల్లి,నవంబర్ 7 (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన కామేపల్లిలో గత 7 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అయ్యప్ప దీక్ష స్వాముల నిత్యాన్నదానానికి ఆర్థిక చేయూత అందించారు.ముచ్చర్ల గ్రామా నికి చెందిన దాసరి ఉమామహేశ్వరరావు రేణుక దంపతులు రూ.10,116 లు నిర్వాహకులు మొండ్రు పుల్లయ్య గురు స్వామికి శుక్రవారం అందజేశారు.వీరు ఖమ్మం లో సాయి మణికంఠ ఎలక్ట్రికల్ సర్వీస్ సెంటర్ను నిర్వహిస్తున్నారు.కామేప ల్లిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి తమ వంతు సహకారం అందించాలని ఆలోచనతో వారు షిరిడి సాయి మంది రంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమా నికి హాజరై నగదు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు,అయ్యప్ప భక్తులు,స్థానికు లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



ఖమ్మం గోపాలపురం ప్రాంతంలోని కాశ్మీర్ దాబా ఎదురుగా గురువారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఒక మగ వ్యక్తి (సుమారు వయసు 22 నుంచి 25 సం,,) మరణించడం జరిగిందని ఖానాపురం హవేలి పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఇతని గురించి వివరాలు తెలిసినట్లయితే ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని, వివరాలకు క్రింది నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఖనాపురం హవేలీ పోలీస్ స్టేషన్8712659122 శ్రీ. ఖానాపురం హవెలి 8712659120 పీఎస్ ఖానాపురం హవేలి 8712659119 ఎస్ హెచ్ ఓ ఖానాపురం హవేలి

## ఇంటికి నిప్పంటించిన వ్యక్తి అరెస్టు

అశ్వాపురం, (ప్రభాతవార్త,నవంబర్ 07

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నివాసి కోడిపాక వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు మద్యం కు బానిసయ్యి ఇంటికి నిప్పంటించిన అతని మనవడు కోడిపాక నాగరాజు పై ఈ నెల 5 వ తేదీన అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేశారు.ఈ కేసు విషయమై దర్యాప్తు అనంతరం శుక్రవారం నాగరాజును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజంగా మార్చుకుందాం

**- ఏఎస్పి విక్రమ్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుందని, మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, సిఐ నాగరాజులు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏఎస్పీకు పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానం వద్దకు చేరుకొని విద్యార్థులతో కలిసి అంబేద్కర్ సెంటర్ మీదుగా బ్రిడ్జి పాయింట్ వరకు ర్యాలీని కొనసాగించారు. ముందుగా ర్యాలీను ఏఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు వారు మాట్లాడుతూ.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పిల్లలు మత్తుకు బానిస కాకుండా మొదట తల్లిదండ్రుల్లో అవగాహన రావాలని అన్నారు. పర్యవేక్షణ చేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారని



అన్నారు. చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై లు రామకృష్ణ, సతీష్, శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయాలపన

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** జాతీయ గీతం వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయి సందర్భంగా దేశవ్యాప్తంగా సామూహిక వందేమాతర గీతం శుక్రవారం ఉదయం 10 గంటలకు బూర్గం పహాడ్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో గుంపులుగా ఉన్న ప్రదేశాలలో వందేమాతర గీతం ఆలపించారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికీ దేశభక్తి భావంతో గీతం ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో కళాశాలలో విద్యాసంస్థలలో విద్యార్థులతో పాడిస్తున్నారు. గీతం గొప్పతనం మాటలలో వర్ణించలేనిది దేశవ్యాప్తంగా రకరకాల సంస్కృతిలను ప్రతిబింబించే ఈ గీతం ప్రతి




భారతీయులు దేశభక్తి తో పాడుతారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

**- పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్**

**- గాంధీ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

**- 42 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు స్వాధీనం**





**సారపాక, ప్రభాతవార్త:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ డిఎస్పి హెచ్చరించారు. బూర్గంతో హాట్ మండల పరిధిలోని గాంధీ నగర్ లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి షాపును ప్రతి ఇంటిని నార్కోటి డాగ్ తో పోలీస్ అధికారులు ఐదు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను 5ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 5 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దు అని హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుతున్నారా లేదా ఎటువైపు వెళుతున్నాడు అనే విషయాన్ని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే తమ దృష్టికి తేవాలని కోరారు. ఐటీసీ పరిశ్రమ ఉండడం వలన ఇక్కడ రకరకాల ప్రజలు నివసిస్తున్నారని వారి పట్ల కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపహాడ్ ఎస్సై మేడాప్రసాద్ అదనపు ఎస్సై నాగబిక్షం ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చత్తీస్‌గఢ్‌లో మహిళా మావోయిస్టు లొంగుబాటు

**చర్ల,నవంబర్ 7 (ప్రభాతవార్త):**
చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ని కైరఘుడ్ లో జిల్లా ఎస్పీ ఎదుట మహిళా మావోయిస్టు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు కమల సోని పై 16 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టే పునరావాస విధానానికి ఆకర్షితులై లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.


# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**- పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి**

**బూర్గంపహాడ్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
పినపాక నియోజకవర్గ అభివృద్ధి, బూర్గంపహాడ్ మండల అభివృద్ధిపై పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి సవాలు విసిరారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం తమ పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ ఎమ్మెల్యే పాయ




వెంకటేశ్వర్ల పై అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజల ఓటుతో గెలిచిన పాయంను విమర్శించే అర్హత నీకు లేదని అభివృద్ధిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ఆ చర్చలో తానే పాల్గొంటానని అభివృద్ధిపై బహిరంగ చర్చ లో తేల్చుకుందామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి 20 నెలల్లో తమ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసి చూపించారని తెలియజేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గౌరారం ఆశ్రమ బాలికల హాకీ జట్టు రాష్ట్రస్థాయికి ఎంపిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గౌరవరం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు క్రీడా రంగంలో మరోసారి ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో హాకీ మరియు హ్యాండ్బాల్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 13 మంది హాకీ క్రీడాకారునులు మరియు ఒక హ్యాండ్బాల్ క్రీడాకారిణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అండర్14 విభాగంలో ఎంపికైన విద్యార్థినులు:ఇరకం దీపికా, కంగాల సంధ్య, పోడియం అనూష, మడకం మోనిక, సోడి అద్విత, కల్లూరి రిషికావర్ధిని, పోడియం సుగుణ, కొమరం నవ్య, మీడియం సునీత.

**అండర్17 విభాగంలో ఎంపికైన విద్యార్థినులు:**

సోడి మధు, ఇర్ప సంధ్య, మీడియం ప్రమీల, పర్షిక అనుష్క. హ్యాండ్బాల్ విభాగంలో ఎంపికైన విద్యార్థిని:పాయం వైష్ణవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడకం మోతీర్ డిప్యూటీ వార్డెన్ పూనెం లక్ష్మీ ్మపతి రావు గ, అలాగే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు అందరూ విద్యార్థినులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఆశ్రమ బాలికలు క్రీడల్లో అద్భుత ప్రతిభను చూపుతూ రాష్ట్ర స్థాయికి చేరుకోవ్నడ అభినందనీయం.

# దుమ్ముగూడెం ఎంపిఓగా వీరారెడ్డి బాధ్యతలు..

**దుమ్ముగూడెం ప్రభాతవార్తత:**



దుమ్ముగూడెం మండల పంచాయతీ అధికారిగా ఎస్ వీరారెడ్డి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు గ్రూప్ 2 ద్వారా ఎంపికై జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ఆయన దుమ్ముగూడెం ఎంపిఓ గా బాధ్యతలు చేపట్టారు గతంలో డిప్యూటేషన్ పై ఎం పీ ఓ గా విధులు నిర్వహించిన రామకృష్ణ డిప్యూటేషన్ రద్దు అవ్వగా ఆయన గుండాల మండలానికి వెళ్లారు ఇదిలా ఉండగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరారెడ్డి గతంలో గ్రూప్ 4 ద్వారా ఎంపికై సబ్ జైల్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు తాజాగా గ్రూప్ 2 ద్వారా ఎంపికై దుమ్ముగూడెం ఎంపీఓ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎంపిఓ వీరారెడ్డిని పలువురు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

# మహోజ్వాల మంత్రం వందేమాతరం గేయం

**- బిజేపి మండల అధ్యక్షుడు నూప రమేష్**

**చర్ల, నవంబర్ 7 ( ప్రభాతవార్త ):** భారత దేశ జాతీయ గీతం 1875 నవంబర్ 7 న బక్ని చంద్ర చటర్జి రాశారని నేటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగాదేశవ్యాప్తంగా శుక్రవారం గీత ఆలాపన చేయాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం లో స్థానిక శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగిందని తెలిపారు. స్వతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులను ఏకతాటిపైకి తేవటమే కాకుండా ఇప్పటికీ అదే స్ఫూర్తిని రగిలిస్తున్నది వందేమాతర గీతం. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ గా నిలిచినది వందేమాతర గీతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ నెంబర్ బాబా ఫహీం జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ మండల కార్యదర్శి శ్రీనివాస చారి మండల కార్యవర్గ సభ్యులు బందా మధు చింతూరి విశ్వనాథ్ సంద్రుగొండ వెంకటేశ్వర్లు మచ్చా వెంకటేశ్వర్లు చింతూరి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారత పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం...

**- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన..**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3, 2025 సందర్భంగా డైరెక్టర్ (దివ్యాంగుల, వయో వృద్ధుల ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ సాధికారత శాఖ, హైదరాబాద్) ఆదేశానుసారం దివ్యాంగుల సాధికారిత రాష్ట్ర పురస్కారాలు 2025 ప్రధానం కోసం వ్యక్తిగత, సంస్థాగత క్యాటగిరి కింద దివ్యాంగుల సాధికారత కోసం సేవలందిస్తున్న అర్హులైన వ్యక్తులు లేదా సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి లెనిన తెలిపారు.

**- వ్యక్తిగత కేటగిరి కోసం...**

1. దివ్యాంగుల సాధికారత కోసం పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తి. 2. రోల్ మోడల్. 3. దివ్యాంగుల అత్యుత్తమ సృజనాత్మకత కలిగిన బాలుడు/బాలిక. 4. అత్యుత్తమ పునరావస నిపుణులు/సిబ్బంది వైకల్య రంగంలో పనిచేస్తున్న వారు. సంస్థాగత వర్గం కేటగిరి కోసం...1. దివ్యాంగుల సాధికారత కోసం పనిచేస్తున్న అత్యంత అత్యుత్తమ సంస్థ. 2. దివ్యాంగుల కోసం పనిచేసే ప్లేస్మెంట్ ఏజెన్సీ. ఈ కేటగిరీల వారిగా దరఖాస్తు ఫారం, మార్గదర్శకాల కోసం వెబ్ సైట్ సందర్శించగలరు. దరఖాస్తుదారుడు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు జతపరిచి హైదరాబాద్ లో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో అందించాలని, ఈ నెల 20 లోపు హార్డ్ కాపీని సమర్పించాలి. వివరాల కొరకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరని కోరారు.

## ముఖ్యమంత్రి ముస్లింల పట్ల అలా అనకుండా ఉండాల్సింది

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:



ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల పట్ల మాట్లాడిన వ్యాఖ్యలు బాగా లేవని, ఆయన అలా అనకుంటే బాగుండేదని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ముస్లిం ల సమావేశంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల పట్ల చేసిన వ్యాఖ్యలు అందరికీ తెలిసినవే. కాంగ్రెస్ ఉంటేనే ముస్లింలు ఉన్నారని కాంగ్రెస్ తోనే ముస్లింలకి మర్యాద దక్కుతుందని కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరని అన్న మాటలు ముస్లిల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తను కూడా కాంగ్రెస్ వాదినేనని కాంగ్రెస్ పార్టీతో పాటు దేశంలో అనేక సెక్యులర్ పార్టీలు ఉన్నాయని దేశ ప్రజల్లో 70 సెక్యులర్ బావ జాలం వారు ఉన్నారని గుర్తు చేశారు. భూమి పుట్టినప్పటినుంచి ముస్లింలు ఉన్నారని,భూమి అంతమయ్యే వరకు ముస్లింలు అల్లాహ్, ప్రవక్త మొహమ్మద్ (స. అ. సం )ను నమ్ముకొని జీవనం సాగిస్తారని నయీమ్ ఖురేషి గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో అమీర్ ఖాద్రి,షమ్మీ, అక్బర్ జాఫర్ ఖురేషి,బాబు జానీ, జమాల్, జుబేద్ ఆలం, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 7:



మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల, మూఢనమ్మకాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 21వ తారీకున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు మండల స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందని అన్నారు. ఈరోజు జరిగిన పాఠశాల స్థాయి పోటీల్లో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు సూరపనేని శాంత కుమారి, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, రామనాథం, గురుమూర్తి, వెంకటేశ్వర్లు, సునీత, శకుంతల ఉన్నారు.

## విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:



నవంబర్ 5 నుండి 11 తేదీ వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర కార్యవర్గ పిలుపులో భాగంగా పి.డి.ఎస్.యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థి అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. జిల్లా నాయకులు ఏ అరుణ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి జె గణేష్ పాల్గొని మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యాసాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల ప్రేరణతో ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ కొదమసింహం జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, స్నేహలత మధుసూదన్, వీరన్న లాంటి ఎందరో విద్యార్థి వీరులు సమాజం మార్పు కోసం దోపిడి పీడన లేని వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరికి సమాన ఉచిత నాణ్యమైన విద్య అందాలని విద్యారంగ మౌలిక సమస్యలపై ఉద్యమిస్తూ పోరాడుతున్న కాలంలో సమయాన ఎమర్జెన్సీ కాలంలో బూటకపు ఎన్కౌంటర్లో శత్రువు దాడుల్లో విద్యార్థి వీరులు ఎంతోమంది అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం మనం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవళిక, పల్లవి, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు సైబర్ నేరగాళ్లకు జైలు శిక్ష

**- ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** సైబర్ నేరాలకు పాల్పడిన ఇద్దరు నిందుతులకు 1 సంవత్సరం, 11 నెలల 2 రోజుల జైలు శిక్ష విదిస్తూ.. గౌరవనీయ న్యాయమూర్తి పి. నాగలక్ష్మి ్ర తీర్పు వెల్లడించారని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. రాజస్థాన్ చెందిన ఈ ఇద్దరు నిందితులు మహిర్ అజాద్ (25 సం), వకీల్(22 సం)పై ఐటీ చట్టం సెక్షన్ల కిండిసెంబర్ 2023 కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపుఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్రాహుల్ వాదించినారు. విచారణ అధికారి అప్పటి ఇన్స్పెక్టర్ టి. స్వామి, దిదీవీ కానిస్టేబుల్ రామకృష్ణ,, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** 1982 లో బకించంద్ర చటర్జీ బెంగాలీలు రాసిన ఖిఆనంద్ మఠ్ఖి అనే నవల నుండి తీసుకున్న ఈ వందేమాతరం గేయం 1875 నవంబర్ 7 లో తీసుకోవడం జరిగినది. ఈ గేయాన్ని ఖమ్మం డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు ఆలపించడం జరిగినది ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి వెంపటి అపర్ణ ప్రభుత్వ న్యాయవాది ఐతం రవీంద్ర , . రత్నాకర్ , అడిషనల్ పీపీ శరత్ కుమార్ రెడ్డి కార్యవర్గ సభ్యులు,సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## న్యాయవాదులు సమిష్టిగా వందేమాతరం గీతాలాపన...

కొత్తగూడెం లీగల్, నవంబర్ 7 ప్రభాతవార్త:



1875 నవంబర్ 7న బంకిమ్‌చంద్ర చటర్జీ రాసిన ఆనందమఠ్ నవలలో మొదటిసారిగా పొందుపరచబడిన వందేమాతరం గీతం నేటితో 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు లైబ్రరీ హాల్లో సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ..ˆవందేమాతరం గీతం భారత జాతి ఆత్మను ప్రతిబింబిస్తుంది. ఈ గీతం మనలో దేశభక్తి భావాన్ని నింపి, దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరింపజేస్తుంది. ప్రతి భారతీయుడి హృదయంలో వందేమాతరం స్ఫూర్తి శాశ్వతంగా నిలవాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్, ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, కే. చిన్నికృష్ణ, అలాగే సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందేమాతరం గేయాలాపన"

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 7 ప్రభాతవార్త:



జాతీయ గేయం ˆవందేమాతరానిక్తి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా"వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్, జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లలో వందేమాతర గేయాన్ని అధికారులు మరియు సిబ్బంది ఆలపించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని,ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలలో భాగంగా సామూహికంగా ఆలపించడం జరిగింది.



## నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

ఆళ్లపల్లి 02 నవంబర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మణుగూరులో బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటనపై శుక్రవారం పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని జెడ్పిటిసి కొమరం హనుమంతు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గుంతల మాయముతో ఉన్న రహదారుల పై తట్టెడు మట్టి పోసే పరిస్థితి లేదని గుంతలమయంతో ఉన్న రహదారులపై ప్రభుత్వం విఫలం వల్ల తరసు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లపల్లి అనంతోగు నుండి కాచనపల్లి వరకు ప్రమాదకరంగా ఉన్న రోడ్లను మట్టితో పూర్చడం జరిగిందని ప్రభుత్వం రోడ్డు మరమ్మత్తుల నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాయం నరసింహారావు కొమరం వెంకటేశ్వర్లు తాటి నాగేశ్వరరావు అనంతోగు యూత్ నాగేష్ రఘుపతి చరణ్ ముద్దుల సాత్విక్ రంజిత్ పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా యువతకు మరో శుభవార్త**

**- హైదరాబాద్‌తో పాటు రాజమండ్రిలో కూడా3 ఫర్నిచర్ శిక్షణ అవకాశం**

**- నేడు కలెక్టరేట్‌లో ఒరియంటేషన్, ఎంపిక పరీక్ష: కలెక్టర్**

కొత్తగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఎం ఎస్ టీ ఐ , ఎఫ్ ఎఫ్ ఎస్ సి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒరియంటేషన్, డ్రాయింగ్, ఆప్టిట్యూడ్, ప్రాక్టికల్ , ఇంటర్వ్యూ పరీక్షలలో 19 మంది అభ్యర్థులు మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్ శిక్షణకు హైదరాబాద్ ఎం ఎస్ టీ ఐ , ఎఫ్ ఎఫ్ ఎస్ సి లో




ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థుల కోసం ఒక్కొక్కరికి రూ. 5,000 రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుంది, అలాగే శిక్షణ కాలమంతా ఉచిత వసతి, భోజనం కల్పించబడతాయని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

**- రాజమండ్రిలో శిక్షణకు 11 సీట్లు**

**- శనివారం ఎంపిక**

అదనంగా, రాజమండ్రిలో ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ శిక్షణ కోసం 11 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ ఎస్20 లో ఒరియంటేషన్, ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ నిరసన ర్యాలీ

**- అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం**

**- నరకానికి మార్గాలు మండలంలోని రహదారులు**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**

అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 07:

అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో గుంటలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని ర్యాలీ నిర్వహించి నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో అన్ని రోడ్లు గుంతలమయమై ఇంత అధ్వాన్నంగా ఎప్పుడూ చూడలేదని,నరకానికి మార్గాలుగా మారిన సందర్భంలో ప్రతీ నిత్యం ఎక్కడో ఒకచోట యాక్సిడెంట్స్ అయి అనేక మంది ఇబ్బందుల పాలవుచున్నరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత ప్రజాసమస్యలు గాలికి వదిలి పట్టించుకునే పరిస్థితి లేదని అందుకే ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిధులు రాబడదామని ,జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు మొదలు పెట్టిన డిజిటల్ క్యాంపెయిన్ వల్ల బిటిపియస్ నుండి 2.50 కోట్లు జిల్లా కలెక్టర్ దగ్గర రోడ్లు బాగుచేయడనికి చెక్ ఇవ్వడం జరిగిందని,అలాగే కొన్ని చోట్ల రోడ్లు గుంతలు పుడ్చే పని మొదలైందని,మండలంలో అన్ని రహదారులు బాగయ్యే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదని,జిల్లాలోడిఎంఫ్ టినిధులు పుష్కలంగా ఉన్నాయని,ఆ నిధులు వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని మండల



వ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తులు త్వరలోనే చేయాలని అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 4 కోట్ల రూపాయల తో మంజూరు చేసినటువంటి సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి మండల ప్రజానీకాన్ని మరియు చిరు వ్యాపారస్తులను ఆర్థిక మరియు ప్రాణనష్టం జరగక ముందే పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేని పక్షాన రాబోయే రోజుల్లో మండల ప్రజానీకంతో చిరు వ్యాపారస్తులతో కలిసి వచ్చే పార్టీలతో అతి పెద్ద ధర్నా కార్యక్రమన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నేలపట్ల సత్యనారాయణరెడ్డి,చిలక వెంకటరామయ్య, ముత్యాల నరసింహారావు, బూర్గంపాడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంపెన శ్రీను, చుంచు రామ్మూర్తి,తూము రాఘవులు,మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందు లాల్, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బాగోతపు సతీష్,మిట్టకంటి సురేందర్ రెడ్డి,లకావత్ రామారావు, శివారపు డాక్టర్ బాబు, మందా హుస్సేన్,తాటి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి శేఖర్,మురికిపూడి అశోక్, కాలవ సంసోన్,మేకల భాస్కర్ తదితరరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల - ఉల్లాస్ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:

మణుగూరు ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం అమ్మకు అక్షరామాల ఉల్లాస్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎంపీడీఓ టి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉల్లాస్ నవభారత్ సాక్షరత అభియాన్ పరిధి లో మహిళ చదువు నేర్చుకో వాలన్న లక్ష్యం తో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామం అక్షరాస్యతగా మారడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో వివోవోబి



సభ్యులు, వివోస్, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ఏపీఎం, ఎంపివో లు పాల్గొన్నారు.




## త్రివేణిలో ఘనంగా వందేమాతరం...

లక్షీ్మదేవిపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



త్రివేణి పాఠశాలలో వందేమాతరం పాట 150 ఏళ్ల వేడుకలు ఘనంగా నర్వహించబడ్డాయి 1875 లో బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఈ దేశభక్తి గీతాన్ని మహానుభావుడు రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచారు. దేశభక్తి స్ఫూర్తిని మేల్కొలిపే ఈ చారిత్ర్మకు గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, త్రివేణి సరస్వతి క్యాంపస్లో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు. విద్యార్థుల గాన సమక్షంలో దేశభక్తి వాతావరణం అలుముకుంది. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... ✓వందేవమాతం గీతం మన జాతి గౌరవానికి ప్రతీక. విద్యార్థులు ఈ విలువలను మనసులో దృఢంగా నాటుకోవాలి,ఖి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణగారు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, నారయణ మూర్తి, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు పాల్గొని బంకిమ్ చంద్ర చటర్జీ ని స్మరించారు.



## పశువులకు గాలి కుంటు వ్యాధులకు టీకాలు వేయించాలి

**- జిల్లా పశు వైద్యాధికారి**

ఆళ్లపల్లి 07 నవంబర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పశువులకు గాలి కుంట వ్యాధులు వస్తున్నాయని తక్షణమే వాటిని గుర్తించి పశువైద్యాధికారులను సంప్రదించి టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పశు వైద్య శాల పరిధిలోని అనంతోగు తిర్లాపురం గ్రామాలలో గాలికుంటు వ్యాధులు వచ్చినటువంటి పశువులను పరిశీలించి వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ప్రతి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధులు వస్తాయి కనుక తప్పనిసరిగా పరిశీలించి వ్యాధి సోకిన పశువులకు టీకాలు వేయాలని పశువైద్య శాల వైద్యాధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# హలో కామ్రేడ్... చలో ఖమ్మం సిపిఐ శతాబ్ది సభను జయపద్రం చేయండి

- త్యాగాల పునాదులపై నిర్మితమైనది సిపిఐ
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు

బోనకల్, ప్రభాతవార్త :

డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మోటమర్రి సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో హాలో కామ్రేడ్స్.. ఛలో ఖమ్మం అంటూ ఇంటింటి ప్రచారాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన 3వ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందని అన్నారు. దోపిడికి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించదని తెలిపారు. వేలాది మంది త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమైనవని అన్నారు. ఈ వంద సంవత్సరాల ఉద్యమాలను, పోరాటాలను, విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.



మోటమర్రి గ్రామంలో అమరులు మరీదు హన్మంతు, వంగాల బసవయ్య, మరీదు నరసింహరావు సిపిఐ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అమరుల ఆశయ సాధనలోనే నేటికి సిపిఐ సభ్యులు, నాయకులు నడుస్తున్నారన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, పోరాటాలు, ప్రజల పక్షాన సాధించిన విజయాలను నేటి తరాలకు తెలియజేస్తూ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, కార్యదర్శి వంగాల కృష్ణ, వంగాల బ్రహ్మం, వంగాల నరేంద్ర, సహకార మాజీ వైస్ ప్రసిడెంట్ గుడిద వెంకటేశ్వర్లు, వంగాల నాగేశ్వరావు, గీత పనివారుల సంఘం అధ్యక్షులు మరీదు మల్లయ్య, వంగాల నారాయణ, మరీదు నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# గుర్తుకొస్తున్నాయి... మీ జ్ఞాపకాలు...

- సామినేనిని మర్చిపోలేకపోతున్న పాతర్లపాడు
- గ్రామాభివృద్ధిలో తనదైన పాత్ర
- పేద వర్గాలకు అండగా ఎర్రజెండా నీడగా ఆయన సేవలు
- అమరుడైన రామారావుకు జననిరాజనాలు
- నేడు పాతర్లపాడులో సంస్మరణ
- సహాజరుకానున్న రాఘవులు ,తమ్మినేని ,జాన్ వెస్లీ తదితరులు

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 7:

నాలుగు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో యువకునిగా కమ్యూనిస్టు భావజాలంతో ప్రజాసేవకు అంకితమైన సామినేని రామారావు ను ఆగంతకులు హత్య చేసిన సంఘటనతో నిర్గాంత పోయిన ఆయన స్వగ్రామం పాతర్లపాడు ఆయన జ్ఞాపకాలను మర్చిపోలేక పోతుంది.. 1980 ముందు నుండి కమ్యూనిస్టులకు కంచుకోటగా భాసిల్లుతున్న మధిర నియోజకవర్గంలో ఖమ్మం జిల్లాలో తాడిత పీడిత రైతుకూలీ సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల పక్షాన ఎర్రజెండాతో మేము అండగా ఉన్నామంటూ హోరాహోరీ ప్రజా ఉద్యమాలు నడిపిన చరిత్రలో సామినేని రామారావు ఒక కార్యకర్త.. అంచలంచలుగా పార్టీ భావజాలంలో ఎదిగిన ఆయన చింతకాని మండలంలో సిపిఎం పార్టీ ని ఊరు ఊరు తిరుగుతూ పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర వర్ణించలేనిది స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బావుటాను ఎగురవేసిన ప్రతి ఫలితంలో ఆయన భాగస్వామి. వెనుకబాటుకు గురైన చింతకాని మండలం ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాలంటే నడుము లోతు గుంటల రహదారులు నరకాన్ని తలపించేవి. ఆనాటి నుండి ప్రజల సంక్షేమ పథకాలకు సంబంధించి ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి నాయకునిగా సర్పంచ్ గా క్రియాశీలక పాత్ర పోషించారు అనడంలో సందేహం లేదు. అలాగే సిపిఎం పార్టీ ఎదుగుదలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తుల్లో ఒకనిగా రాష్ట్రస్థాయిలో రైతు సంఘానికి కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించి ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో రైతు కూలీల సమస్యలపై రైతాంగ సమస్యలపై అనుభవ పూర్వకమైన అంశాలతో ప్రభుత్వాల ఎదుట ఉద్యమ పోరును చేపట్టి ప్రభుత్వాలు స్పందించేలా చేసిన చారిత్రక సాక్షాలు అనేకం. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఏర్పడిన సంక్లిష్ట రాజకీయ పరిస్థితులను చక్కదిద్దుకుంటూ పార్టీ నిర్మాణంపై క్రియాశీలక పాత్ర నిర్వహించిన నాయకుడు రామారావు.

- దాతృత్వంలో ఆయనే సాటి

కమ్యూనిస్టు చరిత్రలో అనేకమంది భూస్వాములుగా బాసిల్లుతున్న వారు





సిద్ధాంతాన్ని నమ్మి ప్రజలకు సేవ చేసేందుకు





ఎర్రజెండా మార్గాన్ని అనుసరించారు. వారి స్పూర్తి ని ఆకలింపు చేసుకున్న సామినేని రామారావు తల్లిదండ్రుల ద్వారా తనకు సంక్రమించిన స్థిరాస్తిలో ఇండ్ల స్థలాలు కొరకు పదేకరాల భూమిని పేద దళిత బడుగు వర్గాలకు పంపిణీ చేసి వారి కి గూడును ఏర్పాటు చేసి నేటికీ గ్రామంలో ఆ కుటుంబాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి ఆయన. గడిచిన కొంతకాలంగా తను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలకు మచ్చ రానీయకుండా 70 ఏళ్ల వయసులో ప్రజలతో ఉండడమే తప్ప రాజకీయ ప్రజాక్షేత్రంలో తాను అడుగుల యేలేనని విశ్రాంతి తీసుకుంటున్నాడు. కుటుంబంతో కలిసి పాతర్లపాడు గ్రామంలో ఎప్పటిలాగే వ్యవసాయాన్ని చేసుకుంటూ పెద్ద తరహా కాలం వెలదీస్తున్న సమయంలో ఆయనపై గుర్తు తెలియని వ్యక్తులు అక్టోబర్ 31న తెలతెలవారుతున్న సమయంలో అత్యంత కిరాతకంగా హత్య చేయడం తో గ్రామం ఒక్కసారిగా శూన్యంలోకి పోయి నిచ్చేష్టంగా మారింది. రాజకీయాల కంటే రామారావుగా గౌరవం పొందిన ఆయన లేరన్న విషయాన్ని గ్రామం తట్టుకోలేకపోయింది. రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీలకు సింహ స్వప్నంగా నిలిచిన సందర్భాల్లో కూడా ఇటువంటి సంఘటనలను ఎదుర్కొని రామారావు అస్త్ర సన్యాసం చేసిన క్రమంలో హత్యకు గురి కావడం మిస్టరీగా మారింది. ఒక మంచి నాయకున్ని కోల్పోయామన్న ఆవేదన లో పాతర్లపాడు గ్రామం వారం రోజులుగా అంతర్మదనంతో ఆవేదన పడుతోంది. వారం రోజులు గడిచినప్పటికీ ఆయన హత్యకు కారకులైన వారు ఎవరో గుర్తించలేని పరిస్థితి నెలకొంది. ఆయనను స్మరించుకుంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం సంస్మరణ దినాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ నాయకులు బివి రాఘవులు, తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తోపాటు పలువురు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున హాజరుకానున్నట్లు తెలిసింది ఏది ఏమైనా ఆయన చేసిన ఎనలేని సేవలు జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి అనడంలో సందేహం లేదు.

# ఘనంగా వందేమాతరం గేయం ఆలాపనలు

మధిర నవంబర్ 7 ప్రభాతవార్త:

వందేమాతరం గేయానికి 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థల్లో వందేమాతరం గీతాలాపలనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గం.లకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, పట్టణ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో సిఐలు డీ మధు డి రమేష్ లు,







మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతరం గీతాలాపలనను నిర్వహించారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

- టీచర్లకు హెల్త్ కార్డు ..ద్వారా ఉచిత వైద్యం అందించాలి: టీఎఫ్‌యూటీఎఫ్

బోనకల్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ సంఘ నిర్మాణంలో భాగంగా శుక్రవారం నాడు బోనకల్ మండల కేంద్రంలో మూడు కాంప్లెక్స్ కమిటీల ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగ్లోత్ రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అసంబద్ధంగా ఉందని, వెంటనే సమీక్షి ంచాలని డిమాండ్ చేశారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా 22 లక్షల టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 32,000 మంది టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారని, కేంద్ర విద్యా శాఖ స్పందించి వెంటనే విద్యాహక్కు చట్టంలోని 23వ క్లాసుని మార్చి విద్యా హక్కు చట్టం అమలైన తేదీ నుంచే టెట్ వర్తించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్, ఆల్ ఇండియా సంఘం ఎస్ టి ఎఫ్ ఐ డిమాండ్ చేస్తుందని, ఆమేరకు ఎస్ టి ఎఫ్ ఐ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వెయ్యమని యుటిఎఫ్ గా డిమాండ్ చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను నాయకత్వం కలిసిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీకి మరియు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీకి ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఉద్యోగులకు హెల్త్ కార్డు పై ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిపడిన డిఎ లను వెంటనే ఇవ్వాలని, పి ఆర్ సి నివేదికను వెలువరించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి ఆమోదయోగమైన పిఆర్సి వర్తింపజేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకొని సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు టైం టేబుల్ మార్పుతో పాటు కేర్ టేకర్ ను నియమించాలని, కేజీబీవీ. యు ఆర్ ఎస్ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇచ్చి సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ జీతాలు పెంచాలని, బేసిక్ ఇవ్వాలని, మోడల్ స్కూల్లో పనిచేస్తున్న టీచర్లకు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుల సమావేశాలను ఎక్కువ శాతం మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే విధంగా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆన్లైన్లో సమావేశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఈకార్యక్రమంలో మండలం అధ్యక్షులు చిన్న రంగారావు, జిల్లా నాయకులు సద్దా బాబు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, మండల కార్యదర్శులు పి. నరసింహారావు, బి.నిర్మల, చిట్యాల. కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు యోహాన్, జానకీ పురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, భాషాబ్రహ్మం, వెంకన్న, నరేంద్ర సింహ బానోత్ రమేష్, అరుణ కుమారి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు .

- కాంప్లెక్స్ కమిటీలు ఎన్నిక ఏకగ్రీవం

బోనకల్ కాంప్లెక్స్ కమిటీ కన్వీనరు రేఖం. శ్రీనుకో కన్వీనర్ కే. పద్మావతి, జానకిపురం కాంప్లెక్స్ కన్వీనర్ గా జి .శ్రీనివాసరావుకో కన్వీనర్ గా గంగుల .పావనికలకోట కాంప్లెక్స్ కన్వీనర్ గా ఎం. లవ కుశ కో కన్వీనర్ గా నసీమా సుల్తానా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అసలైన సొసైటీ మాదే... ఇసుక క్వారీలు మాకే ఇవ్వాలి...

- రెండు సొసైటీ సభ్యుల మధ్య వైరం
- మంత్రి అండతో గుత్తేదారులు ఇష్టారాజ్యం
- గుత్తేదారుల కనుసన్నలతో కొమ్ముకాస్తున్న అధికారులు
- న్యాయం చేయాలని శ్రీ సీతారామ సొసైటీ సభ్యుల ఆందోళన
- కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన..
- తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ..




**కొత్తగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

ఇసుక క్వారీల కోసం రగడ మొదలైంది. ఓ వర్గానికి గుత్తేదారులు వంతపాడుతూ.. అధికారులతో పావులు కదుపుతూ ఇసుక క్వారీని తమకు కాకుండా చేయాలని చూస్తూ గిరిజనుల ఆస్తిని కొల్లగొట్టాలని చూస్తున్నారని మరో వర్గం ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామానికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అసలైన సొసైటీ సభ్యులకు ఇసుక క్వారీలు కేటాయిస్తే తమకు లాభం రాదని అనుకున్నారు ఏమో తెలియదు గానీ స్వయానా మంత్రి అండదండలతో గుత్తి దారుడు ఇష్టారాజ్యంగా మరో సొసైటీని ఏర్పాటు చేశారు. దానికి సంబంధించి సరైన ఆధారాలు లేకపోయినా కానీ గుత్తి దారులకు అనుసరణలతో అధికారులు సైతం వారికే కొమ్ము కాస్తున్నారంటూ భుజం ఎత్తారు అసలైన అర్హులు తామేనని తమకు క్వారీలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. వకే గ్రామానికి చెందిన రెండు సొసైటీల మధ్య వైరం ఏర్పాటు చేస్తూ గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, తమలో తాము కొట్టుకు సచ్చేలా ప్రవర్తిస్తూ తమ మధ్య దూరం పెంచుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**- అసలైన సొసైటీ మాదే... ఇసుక క్వారీలు మాకే ఇవ్వాలి...**

ఈ సందర్భంగా శ్రీ సీతారామ సొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ.. గుత్తేదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని, సొసైటీ రిజిస్ట్రేషన్ మా సొసైటికి చేసి ఆరు నెలలు అవుతున్నా ఇసుక క్వారీని కేటాయించకుండా రెండు వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయింపులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, మా సొసైటికి అన్ని అర్హతలు ఉన్నా గుత్తేదారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని, సొసైటికి రాజీనామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రెండు సంఘాలలో కొనసాగుతున్నామని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ ముత్యాలమ్మ ఇసుక క్వారీ పాలక వర్గం రిజిస్ట్రేషన్ లో కె.కొండాపురంతో పాటు అన్నారం గ్రామాల పేరుతో చేశారని, కానీ రెవెన్యూ పంచాయతీలు వేరని, కానీ అధికారులు గుత్తేదారుల డబ్బులకు లొంగి కె.కొండాపురం గ్రామానికి చెందిన మాకు కాదని ఇతర గ్రామాలకు, ప్రభుత్వం ఉద్యోగం ఉన్న వారు సభ్యులుగా చేసి రిజిస్ట్రేషన్ చేశారని, ఎంక్వైరీ ఆఫీసర్ స్వప్న ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు అన్యాయం చేస్తోందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సమ్మ, జయలక్ష్మి కృ, భారతి, నాగలక్ష్మి కృ, యర్రమ్మ, నర్సమ్మ, వెంకటరమణ, భద్రమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# ఇక నుంచి గ్రామ సింహాలకు నో ఎంట్రీ...

- వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలి
- 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలి...

**కొత్తగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**



గ్రామ సింహాలు... అన్ని కలిసి ఒక సమూహంగా ఏర్పడి అడ్డొచ్చిన జనాలతో పాటు పశువులపై సైతం దాడికి పాల్పడుతూ అందరిని భయాందోళనకు గురి చేస్తున్న సంఘటనలు ప్రస్తుతం మనం వింటూనే ఉన్నాం. వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుపోతుండడం... దీనికి తోడు అవి విచక్షణ కోల్పోయి జనాలపై తిరగబడి అతి కిరాతకంగా వారిని గాయపరుస్తుండడంతో... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకనుండి గ్రామ సింహాలు విచ్చలవిడిగా రోడ్లపై తిరగకూడదని ఆదేవిధంగా రోడ్లపై కుక్కలు, పశువులు తిరుగుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటి నియంత్రణ కోసం సంబంధిత అధికారులు సమిష్టి కృషి చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

**- వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

వీధి కుక్కల దాడిలో గాయపడి ప్రస్తుతం కొంతమంది రాబిస్ వ్యాధి సోకి మరణిస్తుండడంతో సుప్రీంకోర్టు ఈ సంచలన కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్రైవ్ అమలుపై 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలని, స్కూల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి.. కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలంటూ సూచనలు చేసింది. నివేదిక అమలుపై అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవు అంటూ హెచ్చరికలు జారీచేసింది.

**- 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలి...**

వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే జిల్లా పరిధిలో వీధి కుక్కల సంఖ్య ఎంత ఉంది, ఇప్పుడు వరకు గాయపడిన వారు, చికిత్స పొందుతున్న వారు ఎంతమంది ఉన్నారు, అని వివరాలు కూడా నమోదు చేయనున్నారు. దీనికోసం ఆయా శాఖల అధికారులు ఈ స్టేటస్ రిపోర్టును ప్రభుత్వానికి అందజేయనున్నారు. మొత్తం 8 వారాల లోపు అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఈ మేరకు జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాలు, వార్డుల వారిగా వీధి కుక్కల సంఖ్యను లెక్కించనున్నారు.

# 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న వందేమాతరం

**- కలెక్టరేట్ లో సామూహిక గీతాలాపన...**

**కొత్తగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం"వందేమాతరం" రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భం గా భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ శ్రీమతి విద్యా చందన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.





# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత...

**చుంచుపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:** రెండవ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందని ఏడిఈ హేమచంద్ర బాబు తెలిపారు. గొల్లగూడెం, బస్ స్టాండ్, బెర్లిపిట్, బర్మా క్యాంప్, విద్య నగర్, రాంనగర్, ఎం కే నగర్, రామాంజనేయ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ, ఎక్స్ సర్వీసెమెన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు .

# రాజమండ్రి శిక్షణకు 11 సీట్లు అవకాశాన్ని వినియోగించుకోవాలి

**- వడ్రంగికార్పెంటర్ సంఘ పెద్దలకు సూచన చేసిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, వడ్రంగి (కార్పెంటర్) సంఘ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం కలిగిన యువతకు లభిస్తున్న అవకాశాలను వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజమండ్రిలో ఈ సోమవారం నుండి ప్రారంభమయ్యే రెసిడెన్షియల్ ఫర్నిచర్ అసిస్టెంట్ శిక్షణ కోసం 11 సీట్లు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించి శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని ఎస్ 20 గదిలో ఒరియంటేషన్, ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. శిక్షణకు ఎంపికయ్యే అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. 5,000 రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుందని, వసతి మరియు భోజనం పూర్తిగా ఉచితంగా ఆ సంస్థ ద్వారా కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తయ్యిన వెంటనే రూ. 15,000 స్థాయిలో 6 నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశాన్ని కూడా కల్పిస్తారని, అనంతరం వంద శాతం ప్లేస్మెంట్ అదే సంస్థలోనే కల్పిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసుకుని అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారని, రెండవ విడతలో 19 మంది అభ్యర్థులను గురువారం ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాజమండ్రి శిక్షణ కోసం ఇంకా 11 మందిని శనివారం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వడ్రంగి/కార్పెంటర్ యువతతో పాటు ఆసక్తి ఉన్న ఇతర యువత కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# క్యాన్సర్ పట్ల ప్రజలు అవగాహనతో, అప్రమత్తతతో వుండాలి

## - అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా. డి.రామారావు



**ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 7(ప్రభాతవార్త):**

క్యాన్సర్ పట్ల ప్రజలు అవగాహనతో, అప్రమత్తతతో వుండాలని అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డాక్టర్ డి. రామారావు అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ నివారణ అవగాహన దినం సందర్భంగా అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా.డి. రామారావు అవగాహనా కల్పిస్తూ... . దైనందిన జీవితంలో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన చాలా అవసరమని, క్యాన్సర్ అనేది ఒక్కరోజులో వచ్చే వ్యాధి కాదని అన్నారు. ఇది జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పర్యావరణ ప్రభావాలు, వంశపారంపర్య కారణాల వలన క్రమంగా ఏర్పడే ప్రమాదకర వ్యాధి. స్మోకింగ్ (ధూమపానం), ఆల్కహాల్ కన్స్యూమప్షన్ (మద్యపానం), టోభాకొ చెయింగ్ (పోగాకు నమలడం) వంటి అలవాట్లను పూర్తిగా మానేయాలి అన్నారు. తీసుకునే ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు, ట్రనధాన్యాలు, గింజలు, పీచు ఎక్కువగా (ఫైబర్ రిచ్ ఫుడ్) వుండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా శరీర రక్షణశక్తి ( రోగానిరోధక శక్తి ) పెరుగుతుందని తెలిపారు. బేకరీ పదార్థాలు, బయట రోడ్ల మీద అమ్మే తిను పదార్థాలను పూర్తిగా తగ్గించాలి. రోజువారీ శారీరక శ్రమ, యోగ , స్ట్రెస్ మానేజ్మెంట్ ద్వారా హార్మోన్‌ల సమతుల్యత కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటాము. రోజువారీ జీవితంలో ఏమైనా తాగాలన్నా, తినాలన్నా పేపర్ కప్స్ , పేపర్ ప్లేట్స్ వాడడం వల్ల కూడా వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన రసాయనాల ద్వారా విషపదార్తాలు ఏర్పడి ఆరోగ్యానికి హానికారకంగా మారి రకరకాల క్యాన్సర్లకు కారణమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళల సంపూర్ణ ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని మహిళలు ఎదుర్కొనే 8 ప్రధాన ఆరోగ్య సమస్యలపై దృష్టి సారిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సి) ప్రత్యేక వైద్య సేవలను, మందులను ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ఈ ప్రత్యేక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తేవడం, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడం. ప్రతి మహిళా ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండాలని కోరుకోవడం. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కార్పొరేట్ ఆసుపత్రులలో లభించే అనేక చికిత్సలు ఇక్కడ అందిస్తారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి, నిర్ధారించడానికి, వ్యాధి వ్యాప్తిని తెలుసుకోవడానికి, చికిత్సకు ముందు దాని స్థాయిని అంచనా వేయడానికి, చికిత్స ఎంతవరకు పనిచేస్తుందో పర్యవేక్షించడానికి శారీరక పరీక్షలు, రక్త పరీక్షలు (ట్యూమర్ మార్కర్లు), ఇమేజింగ్ పరీక్షలు (సి టి, ఎం ఆర్ ఐ స్కాన్‌లు), బయాప్సీ, ఎండోస్కోపీ, జన్యు పరీక్షలు, క్యాన్సర్ సాధారణ స్క్రీనింగ్ పరీక్షలు రొమ్ము క్యాన్సర్ మమోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ పాప్ స్మియర్ పరీక్ష, పెద్దప్రేగు క్యాన్సర్ పెద్దప్రేగు దర్శిని ద్వారా గుర్తించి చికిత్సలు అందిస్తారు. క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే, చికిత్స చేయడం సులభం, నయం అయ్యే అవకాశాలు ఎక్కువ. కావున ప్రజలు క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహనతో వుండాలని అసంక్రమిత వ్యాధుల జిల్లా నివారణ అధికారి డా. డి.రామారవు తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందే మాతరం"

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**





జాతీయ గీతం "వందేమాతరానిక్కి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా"వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్, అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీపై కేటీఆర్, నామ వివాదాస్పద వ్యాఖ్యలు ఖండించిన ఖమ్మం టిడిపి నేతలు

**ఖమ్మం అర్బన్ నవంబర్ 7(ప్రభాతవార్త):**



హైదరాబాద్ నరంలోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీపై కేటీఆర్,నామ వివాదాస్పద వ్యాఖ్యలను ఖమ్మం టిడిపి నేతలు ఖండించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా రెండు ప్రధాన పార్టీలు స్థానికంగా నిన్న జరిగిన పత్రిక సమావేశంలో పోటాపోటీగా ఎన్టీఆర్ నామస్మరణ చేస్తున్నారు ఎన్టీఆర్ ను ఒక కులానికి ఆపాదిస్తున్నారు స్వర్గీయ ఎన్టీ రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని వర్గాల కోసం ఒక రాజకీయ పార్టీని పెట్టి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చినటువంటి నందమూరి తారక రామారావు ప్రతి పేదవారికి రెండు రూపాయల కిలో బియ్యం పక్కా గృహాలు పెన్షన్ విధానం నందమూరి తారక రామారావు చొరవతో అనేక మందికి రాజకీయ భిక్ష పెట్టిన మహానుభావుడు ఆడబిడ్డలకు ఆస్తి హక్కులు సమాన హక్కులు కల్పించినటువంటి మహానేత ఎన్టీ రామారావు ఆనాడు కేసీఆర్ నుంచి ఈరోజు రేవంత్ రెడ్డి వరకు తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చినవారే ఈరోజు జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల బై ఎలక్షన్ వచ్చిన సందర్భంగా రెండు రాజకీయ పార్టీలు ఎన్టీఆర్ నామస్మరణ చేస్తున్నారు నిన్న నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చేసింది కేసీఆర్ ఏ అని అన్నారు అసలు 99 లో నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదులో హైటెక్ సిటీనీ బీజం వేశాడు. ఆనాడు చంద్రబాబు నాయుడు వేసిన బీజం ఈనాడు తెలంగాణలో ప్రతి గ్రామంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కనబడుతుంది నామ నాగేశ్వరరావుకి రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు ఈనాడు కేసీఆర్ ని చంద్రబాబే కారణం నామ నాగేశ్వరరావు విచక్షణకే వదిలేస్తున్నాము ఆనాడు 2004లో ఎక్కడో వ్యాపారం చేస్తున్న నామా నాగేశ్వరరావును తెలుగుదేశం పార్టీ లోకి తీసుకొచ్చి రాజకీయాలలో 2009లో ఎంపీగా గెలిపించుకొని పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా ఆనాడు చంద్రబాబు నాయుడు చేశారు చంద్రబాబు పేరు వదిలేసి కేసీఆర్ జపం చేస్తున్నాడు. పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టింది నేనే అంటున్నారు మీరు ఆనాడు చంద్రబాబు నాయుడు సలవతోటే పార్లమెంట్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టారు నామా నాగేశ్వరావుకి ఎటువంటి సంబంధం లేదు. ఖమ్మం ట్యాంక్ బండ్ లో ఎన్టీఆర్ విగ్రహం మేమే పెట్టామని ప్రగల్బాల్ పలుకుతున్నారు అది పూర్తిగా అవాస్తవముతో విగ్రహానికి దాతల సహకారంతో ఎన్నారై దాతల సహకారంతో అనేక ఎన్టీఆర్ అభిమానులతో ఖమ్మం ట్యాంక్ బండ్ మీద ఎన్టీఆర్ విగ్రహం పెట్టారు ఆనాడు కృష్ణుడు విగ్రహం రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టి వివాదాస్పదం చేశారు ఆరోజు హడావుడిగా నాశరకం పనులు చేపట్టి ఆ విగ్రహాన్ని హడావిడిగా ప్రారంభించారు ఎన్టీఆర్ పేరు తలవటానికి ఎలాంటి అర్హత మీకు లేదు ఈనాడు నందమూరి తారకరామారావు గురించి దయచేసి ఎన్టీఆర్ ని మీ కంపు రాజకీయాలోకి లాగాకండని విలేకరుల సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లి కొండ మురళి, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, దామాల శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు




# మోడెం క్రాంతికి గోల్డ్ మెడల్ ప్రధానం

## - క్రాంతిరణాదేవ్‌కు అభినందనల వెల్లువ

**ఖమ్మం నవంబర్ 7, ప్రభాతవార్త:**



ఖమ్మం విద్యార్థి క్రాంతిరణదేవ్ కు గోల్డ్ మెడల్ దక్కింది. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ లో కాన్వోకేషన్ వార్షికోత్సవంలో పీజీ సోషియాలజీ డిపార్ట్మెంట్ లో కాలేజీ టాపర్ గా నిలిచి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వీసి ఉమేష్ కుమార్ సమక్షంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. ప్రైవేట్ కాలేజీ లెక్చరర్ మోడం వెంకన్న, విజయల కుమారుడు క్రాంతి రణదేవ్ పాఠశాల విద్య బేబీ మూన్, మోంట్ ఫోర్ట్ , త్రివేణి హై స్కూల్ ఖమ్మంలో, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజీ ఖమ్మం లో, బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ అంబేద్కర్ యూనివర్సిటీ, పీజీ శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ లో చదివి యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా అక్కడ అనేక సమస్యలపై స్పందించి విద్యార్థులను ఐక్యత చేసి చైతన్యాన్ని తీసుకురావడం జరిగింది. గోల్డ్ మెడల్ అందుకున్న క్రాంతి రణదేవుకు బేబీ మూన్ హై స్కూల్ కరస్పాండెంట్ కేసా వీరన్న, త్రివేణి స్కూల్ యాజమాన్యం వైవి చైతన్య కాలేజీ యాజమాన్యం శ్రీవిద్య, శ్రీధర్ క్రాంతి మిత్రులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.

# అనాధ శవాలకు అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, నవంబర్ 7(ప్రభాత వార్త):**

అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివానా రావు రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలలలోకి వెళితే గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలో నర్తకి టాకీస్ ప్రాంతంలో గుర్తుతెలియని ఈ 50 సంవత్సరాల మగ వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందినాడు మృతదేహం దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతదేహాన్ని పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చరీలో భద్రపరిచినారు ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించి జి ఆర్ పి పోలీస్ వారు శవ పరీక్ష అనంతరం అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి అనుమతి పత్రాన్ని ఇచ్చినారు రైల్వే పోలీస్ సిబ్బంది వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చరీ నుండి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.






## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**- మణుగూరులో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:

మణుగూరు మండలం కూనవరం, విప్పల సింగారం, సమితి సింగారం గ్రామ పంచాయితీలలో పినపాక ఎ మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల పక్షపాతి అని అన్నారు. గత ప్రభుత్వం పాలనలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుని ఇస్తుందన్నారు. ప్రతి మండలంలోని ప్రతి గ్రామం లో ఎలాంటి మోసం లేకుండా ప్రత్యేక అధికారులతో సర్వేచేయిస్తూ అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబడుతుందన్నారు. మోసాలు కుట్రలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందించాలనీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, అధికారులు జాగ్రత్తగా పరిశీలించి అర్హులైన వారి పట్టికను తయారు



చెయ్యాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయం పొందాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీనివాసరావు, ఎంపివో వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,కరకగూడెం మండల అధ్యక్షులు ఎక్బాల్ హుస్సేన్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో వాటర్ ట్యాంక్ నిర్మాణంకు భూమి పూజ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:

మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీలోని అరుంధతి నగర్ గ్రామం నందు 30 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణం కు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఓ వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటూ సుపరిపాలన అందివ్వడం సిఎం రేవంత్ రెడ్డి కే సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో నీటి ఎద్దడి కి గురి కాకుండా ముందుగానే ఆలోచించి అధికారులతో చర్చించి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ఈ వాటర్ ట్యాంక్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలందరకు శుద్ధ జలం అందబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ ను త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు




మంచినీటిని అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, డీఈ బ్రహ్మదేవ్ , ఏఈ అరుంధతి , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , కరక గూడెం మండల అధ్యక్షులు ఎగ్బాల్ హుస్సేన్ , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు ,14 టైర్ టిప్పర్ యూనియన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి , బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు , మండల ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రారంభం కానున్న అండర్ 17 క్రీడాపోటీలు

**- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు జిల్లా అధికారులు**

పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 07:

పాఠశాలల క్రీడా సమైఖ్య రాష్ట్ర స్థాయి 69 వ క్రీడా పోటీలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఉమ్మడి 10 జిల్లాలనుంచి జట్టులకు సంబందించిన వివరాలను ఇప్పటికే నిర్వాహకులకు అందజేయడం జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా పంచాయతీ అధికారి అనూష తో కలిసి శుక్రవారం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడాకారులకు అతిథులకు వీక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. క్రీడాకారులు బస్సు చేసే ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి సౌకర్యాల్లో లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ శాఖ పంచాయతీ శాఖ



అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదేవిధంగా విద్యుత్ శాఖ అటవీశాఖ రెవిన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. పోటీలలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు శుక్రవారం మైదానానికి చేరుకొని ప్రాక్టీస్ నిర్వహించారు. కిర్రా పోటీలు పూర్తయ్యే వరకు ఎటువంటి తదితరులు అసౌకర్యం కలవకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో పోటు సంకీర్త్ ఎంఈఓ నాగయ్య విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ఎంపీఓ వెంకటేశ్వరరావు పలు శాఖల అధికారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

**- అమరుల ఆశయాలు సాధిద్దాం**

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 07:



సిపిఐ(ఎంఎల్ )రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ కామ్రేడ్ పెదగొని ఆదిలక్ష్మి మ్మ అధ్యక్షతన జరిగింది. డివిజన్ నాయకులు పావురాల లాలయ్య జెండాను ఎగరవేశారు.ప్రతిఘటన పోరాట తొలి అమరులు బత్తుల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, బిజ్జా వెంకన్న ల(గొందిగూడెం అమరవీరులు ) స్తూపం దగ్గర జరిగిన ఈ సభలో చంద్ర పుల్లారెడ్డి గారి నాయకత్వాన ఏర్పడిన తొలి దళంపై పోలీసులు తప్పుడు సమాచారంతో ఈ దళంపై ప్రజలను ఉసిగొలిపి, దాడి చేయించి పట్టుకొని, ఆ తర్వాత పోలీసులు చిత్రహింసలు పెట్టి ఈ కామ్రేడ్స్ ను బూటకపుఎన్కౌంటర్లో కాల్చి చంపారన్నారు.ఈ తొలి అమరవీరులను స్మరిస్తూ సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు కామ్రేడ్ జగ్గన్న మాట్లాడుతూ పగిడేరు గ్రామస్తుడైన కామ్రేడ్ జగ్గన్న సుదీర్ఘకాలం కామ్రేడ్ దళం లో నాయకుడిగా పని చేసిన అనుభవంతో ఆనాటి త్యాగాల గురించి అమరవీరుల చరిత్ర గురించి వివరించాడు. జగ్గన్న సహచరి కామ్రేడ్ లక్ష మ్మక్క, ఇస్తారి ఎన్కౌంటర్ హత్యకు గురైనారని, మొండికుంట జాన్ రెడ్డి రంగవల్లితో ఎన్కౌంటర్ హత్యకు గురైనాడని, అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేశారు.నేడు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సి న అవసరం ఉందని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మెస్ గోపాల్, బత్తిని సత్యం, పిఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు కొడిమ రాధ, పి వై యల్ నాయకులుమొసలి సతీష్, న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు వై ఎస్ రెడ్డి,తెల్లవెంకటమ్మ,కనతాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా వందేమాతరం గీతాలాపన

అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 07:



తహశీల్దార్ మణిధర్ ఆధ్వర్యంలోఅశ్వాపురం మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున వందేమాతర గీతం 150 సం " పూర్తి చేసుకున్న సందర్భంగా గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875 నవంబర్ 7న ఈ గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించారని ఇది దేశ భక్తికి మాతృభూమిపై ప్రేమకు ప్రతిక అన్నారు.వందేమాతర గీతం భారత స్వాతంత్ర పోరాటంలో ప్రజలను ఉత్తేజపరిచిందని,విప్లవకారుల కు స్ఫూర్తినిచ్చిన గీతం అని,బ్రిటీష్ సామ్రాజ్యం కూల్చివేయటానికి సహాయపడిందని,ఈ గీతం భాష,ప్రాంతం,కులం,మతం వంటి విభేదాలను అధిగమించి ప్రజలందరి ఏకం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలోజాతీయ గీతం వందేమాతరం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతర గీతాలాపన చేయాలని ఆదేశించిన నేపథ్యంలో అశ్వాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో వందేమాతరం గీతం ఆలపించిన ఆశాఖ అధికారులు ఎంపిఓ ముత్యాల రావు, యూడీసీ పద్మావతి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల పై గుంతల మరమ్మత్తులు వెంటనే చేయాలి

**- రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి**

**- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

కరకగూడెం, ప్రభాతవార్త:

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొండంత దూరం ఉందని,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనిమండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు.శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య రావుల సోమయ్య మాట్లాడుతూ...బయ్యారం కరకగూడెం తాడ్వాయిప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుందని,రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆక్షేపించారు.జిల్లా మంత్రులు వెంటనే స్పందించి డిఎంఎఫ్ టి,సిఎస్ఆర్ నిధుల నుండి రోడ్ల పై ఏర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు.రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**

ఇల్లందు రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త :

ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొంబాయి తండాల్లో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను సర్వే చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఇల్లందు



ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతుల నష్టాల గురించి తెలుసుకొని పరామర్శించి ధైర్యం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడుగు నరసింహారావు, ధరావత్ లక్ష్మ, మంగ్యా, మంగీలాల్, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర స్ఫూర్తిని వందేమాతరం గీతం రగిలించింది

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య**

ఇల్లందు, నవంబర్ 7 ప్రభాతవార్త :



దేశ ప్రజల్లో స్వాతంత్ర స్ఫూర్తిని వందేమాతరం గీతం రగిలించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నపయా అన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1870 సంవత్సరంలో బంకిమ్ చంద్ర చటర్జీ



రచించారన్నారు. గీతం దేశ ప్రజల గుండెల్లో భక్తి జ్వాలలో రగిలించి స్వతంత్ర పోరాటానికి తోడ్పడిందన్నారు. దేశ ప్రజలు మతం, భాష, కులం అనే భిన్నత్వాలను మరచి మాతృభూమి ఒకటే మనది అనే చైతన్యంతో ఏకమయ్యారని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్, అరవింద్ ఘోష్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు గీతాన్ని జాతీయ నినాదంగా స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు, డాక్టర్ శ్రీదేవి, కృష్ణవేణి, డాక్టర్ రాకేష్, రాజు, సురేందర్, ఈశ్వర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మాంటిసోరిలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జార్జి బిజ్జు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందవత్ రమేష్ బాబు**

**ఇల్లందు, నవంబర్, 7 ప్రభాతవార్త :** ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందవత్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆయన మాట్లాడారు ఐదు రోజుల నుండి ప్రవేట్ విద్యాసంస్థలు బంద్ పాటిస్తున్న ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందని విద్యార్థుల సమస్యలను గుర్తించి స్కాలర్ షిప్పులు, పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలి అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు యాజమాన్యాలు చెల్లించకపోవడంతో కుటుంబాలతో అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. యాజమాన్యాలు ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసిన తరువాతే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో ఉత్తీర్ణులైన విద్య యువత ఉన్నత



ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి గోపాలకృష్ణ, రత్నాకర్, రాందాస్, రాజేష్, శ్రీ వెద్, నవీన్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల మరమ్మత్తులో ప్రభుత్వం విఫలం

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిండిగల రాజేందర్**

ఇల్లందు, నవంబర్, 7 ప్రభాతవార్త :

రహదారుల మరమ్మత్తులను చేయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిండి గల రాజేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల మీద టాక్స్ లు పెంచి వసూలు చేయడంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ రహదారుల మరమ్మత్తులను చేయించడంలో లేదని విమర్శించారు. వాహనదారులు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారన్నారు. జిల్లాలో డిఎంఎఫ్ టీ నిధులు పుష్కలంగా ఉన్న రోడ్డు మరమ్మతులకు మళ్లించడంలో ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధ్యత తీసుకొని రహదారులను మరమ్మత్తులు చేయించి ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజలు సజావుగా రాకపోకలు



సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నభి, సత్యనారాయణ, బాబు సింగ్ ,కృష్ణయ్య ,శివ, లలిత కుమార్, ఉపేందర్రావు, రవి గౌడ్, రామ్లాల్, వీరస్వామి, శ్రీను, యాకయ్య, రాజేష్, ప్రసాద్, నూర్జాన్, మదర్ బి, శ్యామ్, శ్రీను, వంశీ, ఉదయ్, శ్రీకాంత్, జాలిన్ ,ముత్తయ్య, వెంకన్న ,శ్రీను, ఇమ్రాన్, శివ, చిన్నారి ,రసూల్, హరిప్రసాద్, క్రము , ఖాజా, బాబా, విజయ్ రాజు, నాగేశ్వరరావు ,సాయికుమార్ వీరు కృష్ణ ,ముత్తమ్మ ,నారాయణమ్మ, బాయమ్మ ,ఈశ్వరమ్మ, సాయి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు**

ఇల్లందు రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త :

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు అన్నారు. శుక్రవారం ఈ మేరకు అయిన



ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10: 30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా కేక్ కటింగ్ ఉంటుందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# చెడు మార్గాలు వదిలి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**- బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి**

టేకులపల్లి,నవంబర్ 7, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలంలోని బోడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం బోడు ఎస్సై పి.శ్రీనివాస్ రెడ్డి వారి సిబ్బంది నిర్వహించరు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా బోడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్కు డయల్ చేసి తెలుపాలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. పోక్సో చట్టాల పై అవగాహన కల్పించరు.చెడు మార్గాలలో నడవకుండా మంచిగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలి అని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు చైతన్యం యుద్ధం

**- పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్**

**- ఉత్సాహంగా పాల్గొన్న యువత, విద్యార్థులు, ప్రజలు**

**- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: డిఎస్పి చంద్రభాను**

ఇల్లందు టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:

డ్రగ్స్ నిర్మూలన దిశగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 2కె రన్ నిర్వహించారు. పట్టణంలోని జెకె నుంచి కొత్త బస్టాండ్ వరకు జరిగిన ఈ రన్‌లో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాట్లాడిన డిఎస్పి చంద్రభాను, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. డ్రగ్స్ సేవించడం, విక్రయించడం, సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని, యువత, విద్యార్థులు దీనికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించి, యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు. 2కె రన్‌లో సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, హసీనా, నాగుల్ మీరా, సూర్యం తదితరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన కాంగ్రెస్

## !!మాజీ ఎమ్మెల్యే మెచ్చా

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:*





అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికివదిలేసిందనని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు మెచ్చా ఆధ్వర్యంలో అశ్వారావుపేటఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిరచారు. ఈ సందర్భంగా మెచ్చామాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికిమార్గాలుగా మారాయని, ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు చీమకుట్టినట్టు కూడా లేదనిఅన్నారు. గతం బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్కరోడ్డు కూడా పొయ్యలేదని, పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులుచేసే దిక్కు లేదని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో రూ.23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే రెండేళ్ళుదాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు, పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని అన్నారు.నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగారహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు ఈ పోరాటం ఆపేది లేదని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాషరావు,సున్నం నాగమణి, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, ఐదు మండలాల పార్టీఅధ్యక్షులు, కార్యదర్శుల తదితరులు పాల్గొన్నారు

## మనజాతి ఔన్నత్యాన్ని తెలిపే గేయం వందేమాతరం



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:*

మనజాతి ఔన్నత్యాన్ని తెలిపే గేయం వందేమాతరం అని స్థానిక హైస్కూల్‌హెచ్ఎం పరుచూరి హరిత పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో వందేమాతరం 150వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రముఖబెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని తనఆనందమఠం నవలలో 1875 లో రచించారని, బెంగల్ విభజన సమయంలో వందేమాతరంనినాదంగా ప్రారంభమై దేశస్వాతంత్ర్యాన్ని సాధించే ఉపకరణంగా పని చేసిందనితెలిపారు. భరతజాతి గొప్పతనానని ఐక్యతను ఇందులో రచయిత పొందుపర్చారనిఅన్నారు. ప్రతీ విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.విద్యార్థులకు వందేమాతరం పై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రధాని నరేంద్రమోడీ దేశప్రజలకు ఇచ్చిన సందేశాన్ని స్మార్ట్ టివిలద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:*

బకింగ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయంకు 150 ఏళ్ళు పూర్తి చేసుకాబడిన నేపథ్యంలో అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారంవందేమాతరం గేయంను ఒకే సమయంలో ఆలపించారు. ఈ సందర్భంగా కమీషనర్ నాగరాజుమాట్లాడుతూ భారత దేశ చరిత్ర, త్యాగం, ధ్కైర్యం, ప్రేమ, స్వాతంత్ర్యస్ఫూర్తి వంటి విలువలతో నిండిన పవిత్ర గ్రంథమన్నారు. భారత స్వాతంత్ర్యఉద్యమంలో ఈ గేయం దేశ ప్రజల హృదయాల్లో స్వేచ్ఛా వాయువులు పీల్చు కోవాలనేస్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. అటువంటి పవిత్రగేయాన్ని దేశంమొత్తంఒకేసారి ఆలపించుకోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## జమేదారు బంజరలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన




*దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని జమేదారు బంజరలో సిసి రోడ్ల పనులకు శుక్రవారం భూమిపూజచేయడం జరిగింది. ఎమ్మెల్యే జారె ఆదినారాయణఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అయిన కుంజ సూరిబాబు గ్రామపెద్దలతో కలిసి సిసి రోడ్డు పనులకు కొబ్బరి కాయ కొట్టి పనులుప్రారంభించారు. సిసి రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యేకుస్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అద్యక్షులువెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు తంగెళ్ళ విశ్వనాథ్, కుంజ సూరి, మొడియం మహేంద్ర గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు జూనియర్ కళాశాలలో వృత్తి నైపుణ్య శిక్షణ

*తిరుమలాయపాలెం నవంబర్ 07 (ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండల పరిధి లోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తమ ఓజేటి కార్యక్రమంలో భాగంగా వృత్తి నైపుణ్యాల పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాఫ్ ప్రొడక్షన్ కోర్స్ విద్యార్థులు వ్యవసాయకి అనువైన ఉత్తమ విద్య విత్తన వంగడాలను ఎంపిక మరియు వాటి సాగు పద్ధతులపై అవగాహన పొందారు. మరోవైపు ఇంజనీరింగ్ కోర్స్ విద్యార్థులు యంత్రాలను ఉపయోగించి ఐరన్ మెటీరియల్ కటింగ్ ఫిట్టింగ్ శెట్టి పద్ధతులు వంటి సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించారు. విద్యార్థులు శిక్షణ ద్వారా ప్రయోగతి జ్ఞానాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రారంభ పొందుతారని తెలిపారు. ఇలాంటి ఓజోటి శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు వ్యక్తిగత వికాసానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీఅధ్యాపకులు చంద్రమోళి, శ్రీనివాసరావు,ఉపేంద్ర చారి, వీరభద్రం,చామకూరి ఉపేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాల ఏర్పాటు పై వివాదం!

*తిరుమలాయపాలెం, నవంబర్ 07(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రం లో హైవే రోడ్డు పక్కన ఉన్న సర్వే నెంబర్ 254 కాళీ స్థలం లో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయకుండా, ఊరు చివర దళితుల స్మశాన వాటిక పక్కన ఉన్న దళితులు ఆచారంగా కొలిచే ముత్యాలమ్మ ఉన్న భూమిలో కళాశాల నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు.శ్మశాన వాటికకు పక్కనే ఉన్న ఈ ముత్యాలమ్మ ఆలయ ప్రదేశంలో విద్యాసంస్థను ఏర్పాటు చేయడం సముచితం కాదని, కళాశాలకి వచ్చే విద్యార్థులు, సిబ్బందికి అసౌకర్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ విషయంలో బిఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము వీరబాబుబిఎస్పి పాలేరు నియోజకవర్గ నాయకుడు ఎన్నబోయిన రమేష్, నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము పూలే, సిపిఎం మండల నాయకుడు కొలిచలం స్వామి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. విద్యాసంస్థల కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలను పరిశీలించాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




## పేటలో మొలల వైద్యుడి ఆత్మహత్య

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మొలల వైద్యుడుఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. అశ్వారావుపేటకు పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ వీధిలో కలకత్తాకు చెందినసర్కార్ న్యూటన్ కుమార్ (42) గత కొన్నేళ్ళుగా మొలల వైద్యం చేస్తూజీవనం సాగిస్తున్నాడు. అయితే మద్యానికి బానిస అయిన అతను న్యూటన్ కుమార్‌మరో పక్క ఆర్థిక ఇబ్బందులతో అప్పుల భారంతో తీవ్ర మనోవేదనకు గురై తనక్లినిక్‌లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికిభార్య, ఇద్దరు పిల్లల ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొనితల్లి ఒడిలో కూర్చొని అమ్మా నాన్న కావాలి అంటూ రోధిస్తున్న తీరుస్థానికులను కలచివేసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మనిషిని మనిషి దోచే దోపిడి సమాజం పోవాలి

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:*

భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి, మనిషిని, మనిషి దోచే దోపిడి సమాజాంపోవాలని, సమసమాజం రావాలని సిపిఐఎంఎల్ మాస్కలెన్ నాయకులుపిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తిరుమలకుంటలో కోర్స పోతప్ప, వెంకప్పస్తూపంల వద్ద అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. జెండాను మడివి వెంకమ్మ,మడివి నాగమణి, వేట్ల శ్రీదేవిలు ఆవిష్కరించగా మాస్కలెన్ పాల్వంచడివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పాల్గొని అమరవీరుల ఆశయాలనువివరించారు. విప్లవోద్యమంలో తమ జీవితాలను ఎందరో ధారపోశారని పలువురినిగుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, రామకృష్ణ,మున్నేష్, పోతురాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అద్యక్షపదవికి నామినేషన్ వేసిన అత్తులూరి



*దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:*

దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అద్యక్ష పదవికి అత్తులూరి సతీష్ కుమార్‌శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘ ఎలక్షన్ కమీషనర్ దారా మల్లిఖార్జునరావుకు పలువురితో కలిసి సతీష్ కుమార్‌నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి వెంకన్న, అత్యంఅచ్యుతరావు, శ్రీనివాసరావు, పట్టణ అద్యక్షులు దారా ప్రసాద్, గుడిమెట్ల నాగేశ్వరావు, అడపా సాయి, మనోజ్, గాదం శెట్టి వెంకన్న, పసుమర్తి భరత్, దారా శ్రీను, వీరభద్రం పాల్గొన్నారు.

# ఆ రోడ్డులో ప్రయాణం యమ డేంజర్...?

**ప్రమాదాల కేంద్రంగా మారిన కొణిజర్ల వైరా జాతీయ రహదారి..! నిత్యం ప్రాణభయంతోనే పయనించాల్సిన దుస్థితి ...? కిలోమీటర్కి 150 గుంతలు పడ్డా మరమ్మత్తులకు నోచుకోదు**

. కొణిజర్ల నవంబర్ 07 ప్రభాత వార్త:

రేపటి భవిష్యత్తుకి అభివృద్ధి పేరుతో ప్రజాఓటుతో రాజులు, రాజ్యాలు మారినా ప్రజల తల రాతలు, బాటలు మారడం లేదనడంలో సందేహం లేకుండా, అధికార యంత్రాంగం పనితీరు కి అద్దం పట్టేలా , రాష్ట్రంలో జాతీయ రహదారులు ఎక్కడి కక్కడ గుంతలు పడి ఆద్వాణ్ణంగా తయారైన యమ డేంజర్ గా మారిన దుస్థితి, వారు చేస్తున్న అభివృద్ధికి గీటురాయి కొలమానంగా దర్శనమిస్తున్నాయి. ఐనా కూడా అధినాయకులు స్పందించి ఒక్క అడుగు ముందుకు వేసి గుంతలకు మోక్షం చూపని దుస్థితి నేడు కొణిజర్ల వైరా జాతీయ



రహదారి గుంతలతో దర్శనమిస్తుండడంతో ప్రయాణికులు నిత్య నరకాన్ని చవి చూస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపదూరంలో ఉన్న కొణిజర్ల మండలం కేంద్రం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారిలో కొణిజర్ల పల్లిపాడు మధ్య కిలోమీటర్కి 150 గుంతలు పడి, నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా మరో గత్యంతరం లేక ప్రాణభయంతోనే ప్రయాణం కొనసాగించాల్సిన గతి పట్టింది. ఐనా సంబందిత ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకున్న పాపాన పోకపోవడంతో వాపని తీరు మొద్దు నిద్రలో జోగుతున్నట్లు ఉందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. కొన్ని నెలలుగా ఇలా నరక ప్రయాణంగా మారిన గుంతల రోడ్డు గుండా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రయాణిస్తూ పోతున్నారే కానీ పాపం అనే జాలి కూడా తలవకుండా, ప్రయాణికులు అనుభవిస్తున్న కష్టాన్ని దృష్టిమరచి వ్యవహరిస్తుండడం, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడమేనని విమర్శ లేకపోలేదు. ఇలానే జాతీయ రహదారిలో పెద్ద గుంత వల్లే చేవెళ్ల బస్సు ప్రమాదం చోటు చేసుకొని 20మందికి పైన ప్రయాణికులు ప్రాణాలను బలి తీసుకుంది. ఐనా కూడా గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గుంతలు పడ్డ రోడ్లకు పరమత్తులకు చేయాలని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. ఇంకా మున్ముందు ప్రమాదాలెన్ని జరిగి ఎందరు ప్రాణాలు బలిగొనాలా అని భయంతో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన భాద్యతను పాలకులు మరవడం ప్రజల హక్కులు. కాలరాయడమే, కావున అధికారయంత్రాంగం స్పందించి రహదారుల్లో పడ్డ గుంతలు పుడ్చేలా చెర్యలు చేపట్టి ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకొంటున్నారు.




## జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.5.లక్షల బీమా చెక్కు అంద జేత.

ఏన్కూరు,నవంబర్ 07, ప్రభాతవార్త



:మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల క కార్యకర్త పసుపులేటి కృష్ణ ప్రమాదవశాత్తు మరణించారు. జనసేన పార్టీ అధ్యక్షు లు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీలక కార్యకర్త పసుపులేటి కృష్ణ కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక వాలంటరీ ఏ న్కూరు మండల కేంద్రానికి చెందిన బొగ్గరపు శివకృష్ణ చేతుల మీదుగా జనసేన కా ర్యకర్త కుటుంబ సభ్యులకు అందజేసి పార్టీ తరపున భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో పాశం భరత్,కొవ్వూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

వైరా టౌన్ నవంబర్ 7 (ప్రభాత వార్త)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజీగా ఉండి కూడా వైరా నియోజకవర్గ రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయి. తద్వారా ఎక్కడైతే పంట నష్టం జరిగిందో నియోజకవర్గ పరిధిలో ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయాలని ఫోన్లోని ఆదేశించినారు. వెంటనే సంబంధిత రైతులకు పంట నష్టం పరిహారాన్ని అందించే విధంగా మీరందరూ తక్షణమే పంట నష్టాన్ని నమోదు చేయాలని సూచించినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు



మాలోత్ రాందాస్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఎప్పుడు అధైర్యపడద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. దానికి కూడా పకృతి వైపరీత్యాల వల్ల మొన్న వచ్చిన భారీ తుఫానులకు పంట నష్టం జరిగింది నష్టపోయిన రైతులు అధైర్య పడకండి. మీ పంటను పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందిస్తామని ఈ సందర్భంగా రైతన్ననికి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పత్తి వ్యాపారం చేసే వారిపై చర్యలు



కారేపల్లి నవంబర్ 7 ప్రభాత వార్త

కారేపల్లి లో అనుమతి లేకుండాపత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లెందు మార్కెటింగ్ శాఖ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ శుక్రవారం నోటీసులు అందజేశారు .వారి వద్ద ఉన్న తూకం కాంటాలను స్వాధీన పరుచుకొని ఐదుగురు వద్ద నుండి 8000 రూపాయలు మార్కెట్ ఫీజు వసూలు చేశారు .లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేయొద్దని, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న వారు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వ్యాపారం చేస్తున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా పత్తి వ్యాపా రాలు చేయడం చట్టవిరుద్ధం మరియు శిక్షార్హమైన నేరం. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుంచి లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరం. అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తే, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు నోటీసులు జారీ చేస్తారన్నారు. పత్తి వ్యాపారం చేయాలంటేవ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు అధికారులు నోటీసులు ఇచ్చి వారి వ్యాపారాన్ని అడ్డుకుం టారని పేర్కొన్నారు. అనుమతులు లేని దళారులద్వారా పత్తి వ్యాపారం చేయడం వలన రైతులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పత్తిని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రంజిత్, మధు, రమేష్, కళ్యాణ్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన

కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త



సింగరేణి మండలం గిద్దెవారిగూడెంకు చెందిన సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ భార్య డేగల ధనలక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి, శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడతాయని, ఈ విషయంలో ఎవరు అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజులతో పాటు, నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, ఎండి హనీఫ్, డేగల వెంకన్న, బుజ్జి బాబు,గోసి వెంకట కృష్ణ, సీటు మల్లేష్, తెల్లగర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడిని ఆదుకున్న టిడిపి నాయకులు

వైరా రూరల్ నవంబర్ 7 (ప్రభాతవార్త)

వైరా మండలం నారపనేని పల్లి గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న మండల తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి రాచబంటి కృష్ణయ్య ను వారి స్వగృహం లో పరామర్శించి రూ 11000 లు మందులు అందజేసిన మండల పార్టీ అధ్యక్షుడు కిలా రు సురేంద్ర, మండల పార్టీ కార్యదర్శి గాలి రామకృష్ణ,వైరా పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పమ్మి అర్జున్ మరియు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు చావా కాంతా రావు, మన్నే పల్లి ప్రదీప్,మేదరమెట్ల పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:

రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజమైన రాజకీయ ప్రజాస్వా మ్యం ఉందని,కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలి పించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవ ర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది.అధి కార పార్టీ కాంగ్రెస్ పార్టీకి,బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు అగ్నిపరీక్షగా మారింది.కేవలం మూడు రోజుల్లో ప్రచారం ముగియనుం డగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల హోరు కొనసాగుతూ ఉంది.అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గ ము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ ని యోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరి స్తూ,కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది.శుక్రవారం హైదరాబా ద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెహమ త్ నగర్, బోరబండ కృష్ణానగర్, ఎర్రగడ్డ ఏరియాలో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు,కాంగ్రెస్ పార్టీని గెలిపి స్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంత రావు, డేగల రాజు,వేల్పుల కుమార్,మూల మధుకర్ రెడ్డి,వీరబాబు,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,చింటూ,ఏ.శివ, రేళ్ల పద్మ,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య,రంగారావు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వందేమాతర వేడుకలు

కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త

వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం వందేమాతర గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీగా నిర్వహించి వందేమాతర గీతం ఆలాపన చేశారు మండల పరిధిలోని సూర్య తండా ప్రాథమిక పాఠశాల రావోజి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించి వందేమాతర గేయం 150 వసంతాలు పూర్తి అయినందున, వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి ఎన్ ఎస్ ఎస్ పి ఓ సుధారాణి కొండపల్లి శేషు ప్రసాద్ సూర్య తండా పంచాయతీ కార్యదర్శి భార్గవి గ్రామస్థాయి అధికారులు, త్థి చంద్రకళ, ఆశ నరసమ్మ, అంగన్వాడి టీచర్లు, సరోజినీ కృష్ణవేణి బిందు శ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మేటి నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ సిబ్బంది, శ్రీను రాజు. పాల్గొన్నారు.

## తాళ్లపెంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త:

జన జాతియా గౌరవ్ దివస్ 2025 సందర్భంగా జిల్లా డిఎంహెచ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని తాళ్లపెంట గిరిజన గ్రామంలో లంకాసాగర్ పీ హెచ్సీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, వ్యక్తిగత, దంత పరిశుభ్రత, అలాగే అసంవాహక వ్యాధుల నియంత్రణపై ప్రజలకు వైద్యులు విపులంగా అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి డా. శ్రవంతి సహకరించగా, గ్రామస్తుల నుండి రక్త నమూనాలు సేకరించి రక్తహీనత (అనీమియా) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా డా. కిరణ్ కుమార్ క్యాన్సర్పై అవగాహన కల్పించి, క్యాన్సర్ కు దారి తీసే కారణాలు, ముఖ్యంగా సిగరెట్, పాన్, గుట్కా, మత్తు పదార్థాలు వాడకం ప్రమాదాల గురించి వివరించారు. ఈ వైద్య శిబిరం శ్రీ



ద్వారా గిరిజన ప్రాంత ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే లక్ష ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, హెచ్ఎస్ఈఒ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకుడు బి. నాగేశ్వరరావు, ఎంఎల్హెచ్పీ పుల్లమ్మ, ఎఎన్ఎం డి. రమాదేవి, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయానికి, దేవాలయాలకు ఫర్నిచర్ వితరణ..

**- 3లక్షల రూాలు విలువైన ఫర్నిచర్ అందించిన మధుమోహన్ రెడ్డి...**

సత్తుపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టినాయన) తనయుడు గ్రామాభివృద్ధి దాత మండల యువ కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) కుల సంఘాలకు , దేవాలయాలు, చర్చలు, మసీదులకు, సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయానికి దాదాపు మూడు లక్షల రూపాయల విలువైన ఫర్నిచర్ ను శుక్రవారం మధుబాబు బృందం ద్వారా అందించటం జరిగింది. సొంత గ్రామంలో తను సంపాదించిన దాంట్లో కొంతమేర గ్రామ అభివృద్ధి కోసం



ప్రజల అవసరాల కోసం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తున్న దాసరి మధుమోహన్ రెడ్డిని డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్, ఆర్ ఐ హరి ప్రసాద్, మండల రెవెన్యూ అధికారులు, పలు కుల సంఘాలకు చెందినవారు మధు బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో మధుబాబు సన్నిహితులు కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, జల్లిపెల్లి వాసుదేవరావు ,చిన్ని వెంకటేశ్వరరావు ,మాణికల రామ్మూర్తి ,ఒరుగంటి వీరయ్య, నాగం కృష్ణ ,కోటమర్తి జవహర్లాల్, ఎస్కే సుభాని,తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ధర్నా...

సత్తుపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలోసత్తుపల్లిలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి గు ర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న చర్చల పట్ల యాజమాన్యం ఉదాసీన వైఖరిఅవలంబిస్తున్న కారణంగాఈక్రిందిసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని




జేవిఆర్ ఓసి లో ఎస్ ఓ ఎమ్ రాజేశ్వరరావుకు, కిష్టారం ఓసి మేనేజర్ వి బాబుకు సిహెచ్ పి లో రాంబాబుకు ధర్నా అనంతరం మెమోరాండాలను పిట్ కార్యదర్శిలు జి నరసింహారావు బ్రాంచ్ జాయింట్ సెక్రటరీస్ ఆర్ భరణి ,ప్రసాదు ,ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్ తదితరుల ఆధ్వర్యంలో ఈ దిగువ తెలిపిన డిమాండ్స్ తో వినతిపత్రం అందేయడం జరిగింది.మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి పాత పద్ధతిలో ఇన్వాల్యుడేషన్ చేయాలి. మెడికల్ ఉద్యోగం కొరకు ఎదురు చూస్తున్న డిపెండెంట్ లకు నియామక పత్రాలు వెంటనే ఇవ్వాలి. సింగరేణి ఉద్యోగులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలి. అలవెన్స్ (పెర్క్స్) విధిస్తున్న ట్యాక్స్ ను కూల్ ఇండియాలో మాదిరిగా యాజమాన్యం భరించాలి. వి కె కోల్ మైన్స్ మరియు జీకే ఎక్స్టెన్షన్ ఓసీలను పర్మినెంట్ కార్మికులతో నడిపించాలి. మారు పేర్లను సవరించాలి. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశం గా ఉద్యోగాలు కల్పించాలి. సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చేయాలని నిబంధన సర్కులర్ ను ఉపసంహరించుకోవాలి. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని సెంట్రల్ కమిటీ సూచన మేరకు వినతి పత్రం అందించడం జరిగింది., ఈ కార్యక్రమంలోట్రెజరర్ నరసింహారావు ,వినయ్, బుగ్గ సుధాకర్. జే వి ఆర్ ఓసిపి లో,వీరభద్రు,బాలసుబ్రమణ్యం ,పాషా, మధు ,భరత్ శ్రీను ,ఉపేంద్రచారి ,రామ్మోహన్ రావు,శంకర్ ,డి సుధాకర్ ,బిశేఖర్ ,బన్ను ,శ్యామంత్, నాజర్ ,నాగేష్, లక్ష్మీ ్మనారాయణ ,ప్రేమ్ కిష్టారం ఓ సి పి లో పాల్గొన్నవారు అల్లి శ్రీనివాస్, మధు కుమార్, యోహాన్, మురళి, నాగేశ్వరరావు, మరియు అశోక్. సి హెచ్ పి లో పాల్గొన్నవారు సుశీల్ కుమార్, జక్కం శ్రీనివాస్, తాజుద్దీన్ , కృష్ణ సింగ్, విప్లవ క్రాంతి, శ్రీహరి, మహేష్ మరియు బాగం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై దాడులు ఆపండి

కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:

నిత్యం ప్రజలలో ఉండి ప్రజలకు రాత్రనకా, పగలనకా, ఎండనక వాననక పేద ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ప్రథమ చికిత్స నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం సూచించారు. కల్లూరు పట్టణంలో జరిగిన సేవా సంఘం ప్రథమ మండల మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిదని వారు తెలిపారు. పట్టణాల్లోని ప్రవేట్ హాస్పిటల్స్ కు ప్రజలకు అనుసంధానంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వారి యొక్క తోడ్పాటు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. కల్లూరు మండల అధ్యక్షులు మత్తి గోపాల్ అధ్యక్షతన జరిగిన ప్రథమ మహాసభలో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరిశెట్టి లక్ష ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




మేకపోతుల లాలేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజబోయిన ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు రొంటే రామలింగం, జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కారుమంచి సత్యనారాయణ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మరీదు పుల్లారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుప్పతీ ఆదినారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేశవపట్నం, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కార్యదర్శి బెల్లంకొండ చిన్న భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రాము, జిల్లా కోశాధికారి రాజా చారి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విద్యుత్ సమస్యలకు చెక్

**కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సియండి వారి ఆదేశానుసారం రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకొని వేసవి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కల్లూరు మండలం కల్లూరు విద్యుత్ సెక్షన్ లో చేపట్టిన ప్రణాళిక ముందస్తు చర్య గా ఏ నారాయణపురం గ్రామం లో లో ఓల్టేజి సమస్య పరిష్కార నిమిత్తమై ఏర్పాటు చేయబడిన 11కెవి లైన్ , 3ఫేజుల 100కెవిఎ ట్రాన్స్ఫా ర్మర్ 3ఫేజుల విద్యుత్ లైను కు శుక్రవారం విద్యుత్ సరఫరా ఇచ్చి గ్రామానికి 3 ఫేజు లైను విద్యుత్ సౌకర్యం కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమం ఖమ్మం సర్కిల్ పర్యవేక్షణాధిరి ఇనుగుర్తి శ్రీనివాచారి సత్తుపల్లి డివిజనల్ ఇంజనీర్ లునావత్ రాములు పెనుబల్లి సహాయ డివిజనల్ ఇంజనీర్ సతీష్ కల్లూరు సహాయ ఇంజనీర్ వెంకట్, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొనటం జరిగినది. గ్రామస్తులు రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని 100కెవిఎ ట్రాన్స్ఫా ర్మర్ 3ఫేజుల విద్యుత్ లైను ఏర్పాటు చేసి నందుకు హర్షం వ్యక్తం చేసారు.




## టీయుసిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**- టీయుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్**

పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త:



నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో వంద మందితో నిర్వహించబోయే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు జయప్రదం చేయాలని టీయుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కార్మిక వర్గ కర్తవ్యాలు అంశాన్ని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే. సూర్యం, భారత కార్మికోద్యమ చరిత్ర అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ, టియుసిఐ నిర్మాణం పని విధానం అంశాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య బోధిస్తారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోట్లను పార్లమెంట్ లో ఆర్డినెన్స్ గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలు వలన కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని, కనుక తక్షణమే పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12న వెంటనే ఉపసంహరించుకోవాలని దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్ ను కోత విధించడం పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం కాకుండా కాంట్రాక్టర్స్ ఇష్టం వచ్చినట్లుగా కార్మికులకు వేతనాలు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశం లో కల్లూరు ఏరియా కార్యదర్శి కె. పుల్లారావు, వి.పాపారావు, కె.రమేష్, యస్.కళ్యాణ్, వి. రవి,టీ. రాంలి, బి.లక్షి ్మ, టీ మాధవి, ఎ.కె. బిబి, ఎస్ కె.బీజన్ బీ, నాగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం ఆలపించిన వియం. బంజర్ పోలీస్

పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త:



జాతీయ స్ఫూర్తిని నింపే విధంగా బకింగ్ చంద్ర చటర్జీ రచించిన మన వందేమాతరం గేయం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం విఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వందే మాతర గేయం ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ గేయం చరిత్ర, త్యాగం, ధైర్యం, ప్రేమ, స్వాతంత్రం పూర్తి వంటి విలువలతో నిండిన పవిత్ర గ్రంథం అన్నారు. ఈ గేయం భారత స్వాతంత్ర ఉద్యమంలో, దేశ ప్రజల హృదయాల్లో స్వేచ్ఛ వాయువులు పిలుచుకోవాలనే స్థాయికి తీసుకొచ్చింది అన్నారు. అటువంటి పవిత్ర గేయాన్ని దేశం మొత్తం ఒకేసారి ఆలపించుకోవడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తడిసిన పంటలను షరతులు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చెయ్యాలి.



*తిరుమలాయపాలెం, నవంబర్ 07(ప్రభాత వార్త)*

తడిసిన పంటలను కొనుగోలు చెయ్యాలని పత్తి,వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో పాలేరు డివిజన్ స్థాయి కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులను సర్వేలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఈనెల 13న అఖిల భారత రైతుకూలి సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఆఫీస్ ముందు వేలాదిమందితో ధర్నా కార్యక్రమం చేస్తున్నామని వారు అన్నారు. ఈ ధర్నాతోనైనా ప్రభుత్వం దిగివచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ జిల్లా నాయకులు శీలం సుదర్శన్, సురేష్, గొర్రెపాటి వీరస్వామి, అచ్చా ఉప్పలయ్య, నాగయ్య, నరసింహ, నాగరాజు రామస్వామి, శ్రీకాంత్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతాస్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం..



*కూసుమంచి, నవంబర్ 7 (ప్రభాతవార్త) :*

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయులలో ఐక్యత, పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి నూటయాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ..జాతీయగీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయగీతం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా ఈ గీతాన్ని రచించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఆయన నవల ఖిఆనందమర్ఖిలో మొదటగా ఈ గీతం వెలుగు చూసిందని, ఈ నవల అప్పట్లో ఖిబంగదర్శన్ఖి అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా సమాన గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## 9న జరిగే నెల నెలా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన సిపియం పార్టీ (రావెళ్ల సత్యనారాయణ భవనం) కార్యాలయం నందు జరిగే 35వ నెల నెలా ఉచిత వై శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు స్థానిక విలేకరులతో ఏటుకూరు రామారావు మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబీబీఎస్, (సీనియర్ ఫిజీషియన్) డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్) డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి (ఇఎన్టి) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్టాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



*నేలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజేశ్వరపురం గ్రామం నందు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 4వ తేదీ నుంచి జరిగిన పోటీలలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జట్టులు పోటీలో పాల్గొన్నాయి. రసవత్తర్తంగా జరిగిన పోటీలలో రాజేశ్వరపురం రాజా యూత్ జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఖమ్మం అకాడమీ జట్టు ద్వితీయ స్థానం పొందారు. వినాయక ఫ్రెండ్స్ యూత్ మూడో బహుమతి, ఉదయ్ మోమెరియల్ ట్రస్టు జట్టు నాల్గవ స్థానం. రాయల్ ఫ్రెండ్స్ యూత్ జట్టు ఐదో స్థానం దక్కించుకున్నారు. వీరికి నగదు బహుమతులను నిర్వాహక కమిటీ ప్రతినిధులు అందించారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి నిర్వహాణ కమిటిప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, ఇస్లావత్ బాలాజీ, యం.సుధీర్, పగిళ్ల ఆశోక్, వెంకన్న, రెడ్డబోయిన నవీన్, ఎన్.బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వందేమాతరం గీతం 150 ఏళ్ళ వేడుకలు



*నేలకొండపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:*

వందేమాతరం జాతీయగీతం ఏర్పడి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో వందేమాతరం గీతం వసంతోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతాన్ని అందరూ సామూహికంగా ఆలపించారు. స్వాతంత్రోద్యమ ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చిన వందేమాతరం గీతం యొక్క గొప్పతనాన్ని పలువురు వక్తలు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమములో జడ్పీ డిప్యూటీ సీఈఓ నాగపద్మజ, నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య, ఎంపీవో శివ, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్, నేలకొండపల్లి ఎస్ఐ పి.సంతోష్, స్థానిక గౌతమి హై స్కూల్ కరస్పాండెంట్ కనపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

*నేలకొండపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త*



:ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి, కొత్త కొత్తూరు, పైనంపల్లి, భైరవునిపల్లి, మంగాపురం తండ తదితర గ్రామాలలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన మోంథా తుఫాను కారణంగా రైతులు పండించిన వరి పంట పడిపోయి పూర్తిగా దెబ్బతిన్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా కోసం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంట పొలాలు పరిశీలిస్తున్నట్లు అని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులను అన్ని విధాలుగా అదుకుంటారని ఆయన చెప్పారు. పంట దెబ్బతిన్న రైతులు ఏవ్వరు అధైర్య పడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన సమయంలో రైతులు వారి పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దుర్గ భవాని, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆరంభంలోనే... ఆగమాగం

**ఎక్కడబడితే అక్కడ పత్తి దుకాణాలు..!?**

**ఎవరికి వారే అడ్డగోలు కొనుగోళ్లు ..**

**చూపించిన స్థలం ఒకచోట..వ్యాపారం మరోచోట ..**

**ప్రభుత్వం పర్యవేక్షణను కూడా పక్కన పెట్టింది**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 7:** పత్తి కొనుగోళ్ల వ్యాపార సరళిలో పాతికేళ్లుగా ఎప్పుడూ లేని కొత్త వ్యవస్థ మండలంలో ప్రారంభమైంది. ఇన్నేళ్ల నుంచి ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ పర్యవేక్షణలో పత్తి కొనుగోళ్లు జరిగాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పత్తి కొనుగోళ్లలో జూలూరుపాడు మండల కేంద్రం అగ్రభాగాన నిలిచింది. ఇక్కడ వ్యాపారంపై వచ్చే కోట్ల ఆదాయం ఏన్కూరు మార్కెట్ కమిటీకి చెందుతోంది. జిల్లాల విభజన అనంతరం జూలూరుపాడులో ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి డిమాండ్లు పెరిగాయి. ఎట్టకేలకు ఎన్నో ఏళ్ల తర్వాత ప్రభుత్వం ప్రత్యేకంగా మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం జూలూరుపాడు రెవెన్యూ 218 సర్వే నంబర్ లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ కమిటీకి కేటాయించింది. అంతేగాక వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి మేరకు మార్కెట్ నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు అయ్యాయి. ఇక్కడే పెద్ద సమస్య తయారయింది. ఇన్నేళ్లుగా ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిన భూమిలో భూమిని లీజుకు తీసుకొని సీజన్లో మార్కెట్ కమిటీ నుంచి అనుమతి ఉన్న ట్రేడర్లు పత్తి కొనుగోలు చేసేవాళ్ళు. కానీ ప్రభుత్వ టెండర్ల ప్రక్రియ జాప్యం కావడంతో నిర్మాణ పనులు కూడా ఆలస్యం జరిగి పత్తి కొనుగోళ్ళ జరిపేందుకు స్థలం లేకుండా పోయింది. దీంతో రైతులు పండించిన పంటను అమ్ముకోవాలన్నా, ట్రేడర్లు కొనుగోళ్లు చేయాలన్నా గాని, పత్తి కొనుగోలు కౌంటర్ ఏర్పాటు చేయడానికి ప్రత్యేక స్థలం లేకపోవడంతో సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ పత్తి కొనుగోళ్ల కోసం అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి కేటాయించాలని స్థానిక తాసిల్దార్ కు ఆదేశించారు. ఈ మేరకు పత్తి మార్కెట్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని చూపిస్తూ ఇదే ప్రాంతంలో కొనుగోళ్లు జరపాలని ట్రేడర్లకు సూచించారు. ఈ పరిస్థితులను ఆసరాగా తీసుకున్న కొంతమంది లైసెన్సు ఉన్న వ్యాపారులు, అసలు అనుమతులు లేకుండా ఉన్న వ్యక్తులు చాలామంది ఎక్కడబడితే అక్కడ అడ్డగోలుగా పత్తి కొనుగోళ్లు జరుపుతున్నారు. తహసీల్దార్ చూపించిన ప్రాంతంలో కొనుగోళ్లు చేయకుండా ఎవరికి వారే, ఎక్కడబడితే అక్కడ దుకాణాలు తెరిచారు. ఈ ట్రేడర్స్ అందరికీ నిర్దిష్ట ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోళ్ల వ్యాపారానికి అనుమతులు ఇస్తారు. నిబంధనలను బేఖాతర్ చేస్తూ అటు లైసెన్స్ ఉన్న కొందరు వ్యాపారులు, లైసెన్స్ లేని వ్యక్తులు మరికొందరు పత్తి కొనుగోళ్లు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏటా ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో పత్తి కొనుగోళ్లు జరుగుతాయి. కానీ ఈ ఏడాది మార్కెటింగ్ శాఖ నుంచి అనుమతి లేకపోవడంతో ఆ శాఖ యంత్రాంగం పర్యవేక్షణను పక్కన పెట్టింది. పత్తి కొనుగోళ్లపై యంత్రాంగం నిఘా కొరవడింది. ఇదే అదునుగా భావించిన అడ్డగోలు వ్యాపార వ్యవస్థ పత్తి రైతులను నిలువు దోపిడీ చేస్తుంది. అసలే భారీ వర్షాల కారణంగా ఈ ఏడాది పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా చేలల్లో పత్తిని తీసుకోవడానికి కూడా రైతులు ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు కూలీల కొరత కూడా ఎక్కువైంది. దిగుబడులు గణనీయంగా తగ్గాయి. చేతికందిన కొద్దిపాటి పంటను అమ్ముకునే రైతులు మార్కెట్లో దోపిడీ బారిన పడుతున్నారు. క్వింటా పత్తికి మద్దతు ధర 8110 రూపాయలు ప్రభుత్వం ప్రకటించింది. కానీ నాణ్యత లేదనే పేరుతో క్వింటా పత్తి 4000 కే కొనుగోలు చేస్తున్నారు. దీంతో గ్రామాల నుంచి మండల కేంద్రానికి వాహనాల్లో తీసుకొచ్చిన పత్తిని తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక అయినకాడికి రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో పత్తి కొనుగోళ్లు జరగాలని, ప్రభుత్వం చూపించిన ప్రాంతంలోనే లైసెన్స్ ఉన్న వ్యాపారులు కొనుగోళ్లు జరపాలని, మార్కెట్ వద్ద వ్యాపారులు, హమాలీలతో పాటు మార్కెట్ కు వచ్చే రైతులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఏన్కూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి బజారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం చూపించిన స్థలంలోనే పత్తిని కొనుగోలు చేయాలని, వ్యాపారులు కచ్చితంగా నిబంధనలను పాటించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే పర్యవేక్షణపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# పాల్వంచ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 7 ప్రభాతవార్త:**



గురువారం అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 9 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు మరియు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 9 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు, సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో భాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సై సుమన్, కానిస్టేబుళ్ళు హుస్సేన్, అబ్బురాములు పాల్గొన్నారు.

# ప్రతి రోజూ గస్తీ నిర్వహించాలి

**పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే స్పందించాలి**

**సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**

**లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ**





లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త

డయల్ 100కు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలని, పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యా యం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చేతిరాతలను చెరిపేసిన..డిజిటల్ ఫ్లెక్సీలు

**.ఉపాధి కోల్పోయిన చేతిరాత కళాకారులు.**

**ఫ్లెక్సీలతో పర్యావరణానికి ముప్పు.**

*ఏన్కూరు, నవంబర్ 07, ప్రభాతవార్త*

:పేదరికం ఉట్టిపడేలా..దరహాసం మురిపించేలా ఊహలు..బొమ్మలతో చిత్రకారుల ఎన్నో అందాలకు ప్రాణం పోశారు.చెదిరిపోయిన రంగుల కల కలగానే మారింది.ఫ్లెక్సీ ప్రపంచంలో వారి కుంచె కుచించుకుపోతుంది.రంగుల కళ వారి ఆశయాలను చెల్లా చెదురు చేసింది. కుంచెను నమ్ముకున్న వారి ముఖాలలో వెలుగు రేఖలు కనబడట ము లేదు.కుంచె పట్టుకుంటే చాలు..సెకనలలో బొమ్మను గీసి చూపెడతారు.ఒకప్పు డు కళాత్మకతకు అద్దం పట్టే రంగులు..కుంచెలు పట్టిన చేతులు ఇప్పుడు టెక్నాలజీ పోటీకి నిలువ లేక కూచించుకుపోతున్నాయి.ప్రస్తుతము అందుబాటులోకి వచ్చిన సాంకేతిక ఫ్లెక్సీలు..డిజిటల్ ప్రింటర్లు..మార్కెట్లోకి రాకముందు చేతి కళా నైపుణ్యం తో ప్రకటనలు..వ్యాపార సముదాయా బోర్డులు..బ్యానర్లు..రాసే చేతిరాత కళాకారు లు (పెయింటర్లు )నేడు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు.గతంలో రాజకీయ పార్టీల వాల్ పెయింటింగ్ లు..ఎన్నికల ప్రచారానికి పె యింటర్ ల ద్వారా బ్యానర్లను ఉపయోగించే వారు.దీంతో వేలాదిమంది ఎన్నికల స మయంలో ఉపాధి పొందేవారు.ప్రస్తుతం మారిన కాలానికి..అనుగుణంగా కళాకారు ల గోడ రాతలు కనుమరుగైపోయాయి.మారిన పరిస్థితుల దృశ్య చేతిరాతలు పూర్తి గా యంత్రంలోకి మారిపోయాయి.ప్రస్తుతం తక్కువ సమయంలో..తక్కువ ఖర్చుతో డిజిటల్ ఫ్లెక్సీలు



అందుబాటులోకి రావడంతో..చేతిరాత కళాకారులకు పని లేకుం డా పోయింది.గతంలో చేతిరాతతో రాత్రిం..బగళ్లు కష్టపడ్డ పెయింటర్లకు నూతన సాంకేతికతను నేర్చుకోకపోవడంతోపాటు యంత్రాలు కొనుగోలు చేసే అంత ఆర్థిక వన రులు లేకపోవడం పెయింటింగ్ కళాకారులకు తీరని కష్టాలను మిగులుస్తుంది. ప్రస్తుతం అతి తక్కువ ధరలతో రంగురంగుల డిజిటల్ ఫ్లెక్సీలు..అందుబాటులోకి రావడ ముతో ప్రతి ఒక్కరు డిజిటల్ ఫ్లెక్సీలను ప్రతి పనికి ఉపయోగించడం వల్ల ఫ్లె క్సీ తయారీలో ఉపయోగించే రసాయనాలు పర్యావరణానికి హానిచేస్తాయని శాస్త్ర వేత్తలు చెబుతున్న..వారిని లెక్కచేయకుండా ప్రతి ఒక్కరు తమ అవసరాల కోసం డిజిటల్ ఫ్లెక్సీలను ఉపయోగిస్తున్నారు.పర్యావరణానికి హాని కలిగించే సిరామిక్స్.. ఫ్లెక్సీ రంగుల సమాజంలో చలామణి అవుతున్నారు.కంప్యూటర్ పరిజ్ఞానం పెరిగే స రికి ఆర్టిస్టుల స్థానంలో ఫ్లెక్సీ మిషనరీలు ఆవిర్భావించాయి.గంటలే వేసే బొమ్మను సె కండ్ లో కంప్యూటర్ నుంచి ప్రింట్ బయటికి రావడంతో రంగుల ప్రపంచానికి తెరప డిపోతుంది.రంగులతో అందాలను సృష్టించిన ఆర్టిస్టుల కళ చెదిరిపోయింది.ప్రభుత్వ ప్రకటనలు




ఇవ్వాలంటున్న పెయింటర్లు. ప్రస్తుతం డిజిటల్ ఫ్లెక్సీలు అందుబాటులోకి రావడంతో తమ జీవనం గగనం అయి పోయిందని..డిజిటల్ ఫ్లెక్సీలు..డిజిటల్ పెయింటర్ల రాకతో ఉపాధి కోలిపోయిన పె యింటర్లకు ప్రభుత్వం తరుపున ఉండే ప్రకటనలను డిజిటల్ ప్రింటర్లకు కాకుండా పె యింటర్స్ కు అప్పగించాలని చేతిరాత కళాకారులు కోరుతున్నారు.ఆర్థిక కృంగిపో తూ తమ కళను..జీవితాన్ని కోల్పోతున్న తమపై ప్రభుత్వం దృష్టి సాధించాలని పె యింటర్లు కోరుతున్నారు.చేతిరాతను నమ్ముకొని జీవనం సాగిస్తున్న కళాకారుల.. జీవితాలలో వెలుగులు నింపడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉం దని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.తాము రాసిన చేత రాతలు..చెరిగిపోకుం డా ఉంటాయని..సాంకేతికతకు బానిస కాకుండా..కళను బ్రతికించాలంటే పెయింట ర్లను ప్రభుత్వం ప్రకటనల ద్వారా..లేదంటే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి ఆర్థిక సహా య సహకారాలు అందించాలని చేతిరాత కళాకారులు కోరుతున్నారు.

# ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో వందేమాతరం సామూహిక గీతాలాపన.




*ఏన్కూరు,నవంబర్ 07, ప్రభాతవార్త :*

అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన వందేమాతరం గేయం నేటి తో 150 సంవత్సరాలు లు పూర్తయిన సందర్భంగా..మండల కేంద్రమైన ఏనుకూరు లోని పోలీస్ స్టేషన్ లో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్య క్రమాన్ని నిర్వ హించారు.వందేమాతరానికి ఉన్న చారిత్రక..జాతీయ ప్రాముఖ్యతను గుర్తించిన భా రత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని 2025 అక్టోబర్14వన జరిగిన కేంద్ర మంత్రివర్గం జాతీయ గేయం వందేమాతరం150 సంవత్సరాలు పూర్తయిన సందర్భ ముగా..కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దేశవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన వేడుకలను ఆమోదించింది.దీని ప్రకారం ప్రభుత్వం 2025 నవంబర్ 7వ తేదీ నుండి 2026 నవం బర్ 7వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా ఏడాది పొడవునా స్మా రక కార్యక్రమాల ద్వారా వందేమాతరం 150 సంవత్సరాలను జరుపుకోవాలని నిర్ణ యించింది.దీనిలో భాగంగా.. ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మండల కేంద్రమై న ఏనుకూరులోని పోలీస్ స్టేషన్ నందు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు..ఉపాధ్యాయులు..పోలీస్ ఆఫీసర్స్ కలిసి ఉద యం10:00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఆలపించారు.ఈ సం దర్భంగా స్వాతంత్ర సమరములో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీ తాన్ని అందరూ కలిసి భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా ఆలపించారు. సామూహిక గీతా లాపన కార్యక్రమం జాతీయ సమైక్యత..దేశభక్తిని మరొసారి సాటింది..వందేమాత రం గీతం భారత మాత ఔన్న త్యాన్ని..శక్తి సామర్థ్యాలను వివరించే ఒక మహోన్నత మంత్రం వంటిదని ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సంధ్య,పోలీస్ సిబ్బంది,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు,ఉపా ధ్యయులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధన కోసం ప్రజా యుద్ధ మార్గం

*కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త*

ప్రజా ఉద్యమాల్లో మమేకమై అలుపెరుగని పోరాటం చేసి అమరులైన నేతల ఆశయ సాధన కోసం ప్రజా యుద్ధ మార్గం చేపట్టాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవు నూరి మధు గౌని ఐలన్న పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ మేరకు శుక్రవారం సింగరేణి మండలం మాదారం గ్రామంలో అమరులైన కామ్రేడ్ షేక్ బిక్కుమీయా తుమ్మలపల్లి హనుమంతరావు లా సంతాప సభ మండల నాయకులు కామ్రేడ్ కుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య పార్టీ స్తూపం పై జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవు నూరిమదన్న గౌని ఐలన్నలు మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో భూమికోసం భుక్తి కోసం అసమానతలు లేని విముక్తి కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అమరవీరులు దాదాపు 15 వేల మంది వీరులు వీర వనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు.అనేక నిర్బంధాలను దాడులను ఎన్కౌంటర్లను ఎదుర్కొని వారి నాయకత్వంలో అనేక విజయాలు సాధిస్తూ దాదాపు పది లక్షల ఎకరాల పోడు భూములను నరికించి భూమిలేని ఆదివాసి గిరిజన గిరిజన ఇతర పేద ప్రజలకు పంచి పెట్టారని పేర్కొన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ వీసా చట్ట 2006 అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ 2022 నూతన అటవీ హక్కుల చట్టం నియమావళి పేరుతో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. 2026 మార్చి 30 వరకు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తానని మోడీ అమిత్ షా కంకణం కట్టుకొని క్రూర రాక్షస నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఎన్కౌంటర్ల పేరుతో దాదాపు 15 వందల మంది వీరులను అమాయక ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యకాండ చేసిందని తెలిపారు. మానవ హక్కులను విస్మరించి తీవ్ర రాక్షస నిర్బంధాన్ని కొనసాగిస్తుందని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు రైతులు కూలీలు కార్మికులు ప్రజాస్వామికవాదులు పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీ మ్నారాయణ మండల కార్యదర్శి వై ప్రకాష్ కోయిల శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి బి వీరు గడ్డ వెంకన్న కావేటి నాగేశ్వరరావు నరేష్ సురేష్ సతీష్ ఎర్రయ్య శివయ్య గురవయ్య గోవిందు అంజి అలం చంద్రయ్య బైరు మల్ల లక్ష్మయ్య తావూరియా నాగయ్య నరసింహారావు విష్ణు నారాయణ జితేందర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సీ.వీ రామన్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.

*.ఏన్కూరు,నవంబర్ 07, ప్రభాతవార్త*

:నోబుల్ బహుమతి గ్రహీత..తొలి భారతీయ శాస్త్రవేత్త అయిన సీ.వీ రామన్ ను ప్ర తి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు నాగరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మూల పోచా రం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో భారతదేశం గర్వించే భౌతిక శాస్త్రవేత్త సీ.వీ రామన్(చంద్రశేఖర్ వెంకట రామన్)137వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు.సీ.వీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ..1888 నవంబర్ 7వ తేదీన తమిళనాడులోని తిరుచునా పల్లి సమీపంలో అయ్యాన్ పెటాయి గ్రామంలో సీ.వీ రామన్ జన్మించారని ఆయన అన్నారు.చిన్నతనంలోనే విజ్ఞానం పట్ల ఆయన ఆసక్తిని కనబరిచారని 1907 సం వత్సరంలో మద్రాస్



విశ్వవిద్యాలయం నుండి గోల్డ్ మెడల్ సాధించిన తొలి భారతీ యుడని..1930వ సంవత్సరం ఆసియాలో విజ్ఞాన శాస్త్రం రంగంలో నోబెల్ బహు మతి పొందిన మొదటి వ్యక్తి సీ.వీ రామన్ అని ఆయన తెలిపారు.అదే విధంగా పా ఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ..మన దేశ గొ ప్ప శాస్త్రవేత్త సర్ సీ.వీ రామన్ జయంతిని జరుపుకోవడం ప్రతి ఒక్కరికి గర్వకారణ ము అని ఆయన అన్నారు.సీ.వీ.రామన్ విజ్ఞాన శాస్త్రరంగానికి చేసిన కృషిని గుర్తిం చి 1954లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారత రత్నను ఇచ్చి సత్క రించిందని ఆయన అన్నారు.సీ.వీ రామన్ ఎఫెక్ట్ ఎప్పటికీ శాస్త్రీయ పరిశోధనలో ఒ క మైలురాయిగా నిలిచిందని.సీ.వీ రామన్ ముఖ్యంగా కాంతి స్వభావం..కణాల వి స్తృత పరిశోధన ద్వారా శాస్త్ర సామ్రాజ్యాన్ని విస్తరించారని వారి సేవలను ఆయన కొనియాడారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28న జరుపుకుంటారని వారు తెలిపారు.సీ.వీ రామన్ ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ తరం విజ్ఞాన శాస్త్ర రంగ ములో కొత్త పుంతలు తొక్కాలని విద్యార్థులను ఆయన కోరారు.ప్రస్తుతం విద్యార్థు లు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రఖ్యాత శాస్త్రవేత్తలుగా ఎదిగి మ న మాతృభూమికి గొప్ప పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమము లో డిప్యూటీ వార్డెన్ బి.రవి,ఉపాధ్యాయులు భూక్యా రవి,ఎం.చందర్ రావు,వి.రమే ష్,జె.నాగేశ్వరరావు,హరియా నాయక్,సింగ్యా,ఉష శ్రీ,సౌందర్య,విద్యార్థులు పాలు గోన్నారు.

## నందన వనంలా రెబ్బవరం ఉన్నత పాఠశాల పెరటి తోట:

*వైరా రూరల్ నంబర్ 7 (ప్రభాత వార్త)*

వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పచ్చదనం,ఆరోగ్యం లో భాగంగా పాఠశాల ఆవరణ లో పెరటి తోట(కిచెన్ గార్డెన్) పెంపకం ను ఉపాద్యాయులు విద్యార్థులు కలిసి చేపట్టారు.దీనిలో భాగం గా బెండ, గోరు చిక్కుడు,దోశ,గుమ్మడి, టమాటో,కాకర,దొండ మొక్కలు ,గోంగూర,బచ్చలి కూర,తోటకూర,చుక్క కూర,పాలకూర,కరివేపాకు మొక్కలునాటి సాగుచేసత్తున్నారు.ఎలాంటి పురుగుమందులు వాడకుండా పాఠశాలలోనే తయారు చేసిన సేంద్రీయ ఎరువు నువాడి సాగుచేసత్తున్నారు,,ఉపాద్యాయులు విద్యార్థులను ఒక్కోరోజు ఒక్కో తరగతి విద్యార్థులు తో వాటి పోషణబాధ్యతను చూస్తారు.

ఇక్కడ కాసిన కూరగాయలు,ఆకు కూరలను రెండు,మూడు రోజుల కొక సారి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో వడ్డిస్తున్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు ,ఏపిపిసి ఛైర్మెన్ ఆకుల లలిత,వ్యాయామ ఉపాద్యాయులు చంద్రశేఖర్, ఆంగ్ల ఉపాద్యాయులు కిరణ్ లు ప్రత్యేక శ్రద్ధ తో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఉపాద్యాయులు వెంకట్రావు,లలిత,భవానీ,శ్రీనివాసులు,నరసింహా రావు,భాగ్యలక్ష్మి మ్మ,మోహనరావు,,దొడ్డ వరప్రసాద్ వారి ఖాళీ పిరియర్డ లో ఈ కిచెన్ గార్డెన్ లో కలుపు ను నివారిచేలా చూస్తున్నారు కిచెన్ గార్డెన్ చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేసారు.మంచి పోషక విలువలతో కూడిన పురుగు మందులు వాడని కూరగాయలు పిల్లల కు అందించడం పట్ల తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేత



నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి షాట్ తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తాహసిల్దార్ సురగి సైదులు, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాసరావు లు సర్టిఫికెట్లను అందజేశారు, క్విజ్ పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థులు,ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థులు, తృతీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నే విద్యార్థులు,వ్యాసరచన పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థిని పంగ లోహిత ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నే విద్యార్థిని జి పూజిత, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థిని పి చందన,ఉపన్యాస పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నే విద్యార్థి ఎస్ శివమణి . ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థి ఎం మణికంఠతృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు చెందిన విద్యార్థిని కె అక్షర దీపిక లు సాధించగా సర్టిఫికెట్లను అందజేశారు, ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్, కే సైదులు, వి శ్రీనివాసరావు, కట్టా వెంకటేశ్వరరావు, రాఘవరెడ్డి, లక్ష్మీ శ్రీ నరసింహారావు, ఆర్ మానస పాఠశాల సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా లలితా సహస్ర నామ పారాయణములు

మేళ్ళచెర్వు నవంబర్ 07 ప్రభాత వా



స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయములో శుక్రవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీ లలితా సహస్ర నామ పారాయణములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు అభిషేకములు దీప ప్రార్థనలు ఘనంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆకాశ దీపోత్సవములు అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి : నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురం లో మహా సిమెంట్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

మేళ్లచెరువు నవంబర్ 7 ప్రభాతవా



మ్తండలం లోని వెంకట్రాంపురం గ్రామంలో 7 లక్షల 10 వేల రూపాయలతో సీ ఎస్ ఆర్ నిధులతో మై హోమ్ ఇండస్ట్రీస్ మహా సిమెంట్ వారు నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకట్రాంపురం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారములు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీరామ్, పంచాయతీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి ,గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్ కుమార్ తోపాటు గ్రామ పెద్దలు మండల స్థాయి ముఖ్యులు పరిశ్రమ అధికారులు ,గ్రామ ప్రజలు , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవా

సూర్యాపేట జిల్లాలో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి దామచర్ల శ్రీనివాసరావు తెలిపారు, ఆయన గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15 వరకు వేయనున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, టీకాలు వేసే గ్రామాలలో రైతులకు ఒకరోజు ముందుగా టాం టాం ద్వారా సమాచారం ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు, నేరేడుచర్ల మండలంలో నాలుగు బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు సిబ్బంది మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు వేస్తున్నట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ, ఎల్ ఎస్ ఏ దుర్గ భవాని, సిబ్బంది మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## 9 న బ్రాహ్మణ కార్తీకమాస వన సమారాధన

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 7, ప్రభాతవార్త

:హుజూర్ నగర్ నియోజక వర్గ బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 9న నిర్వ హించేందుకు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ నవం బర్ 9 న ఆదివారం హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని కల్వ కోలను ప్రసాదు సోదరులకు చెందిన మామిడి తోటలో నిర్వహించే నియోజకవర్గస్థాయి ఏడు మండలాల కార్తీక వన సమారాధన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాల్లో బ్రాహ్మణ సామా జికవర్గ బంధుమిత్రులందరూ పాల్గొనాలని వారు పిలుపు ని చ్చారు. కార్యక్రమంలో భాగం గా పిల్లలకు ఆటల పోటీలు పెద్దలకు సన్మానములు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సం ఘం ప్రధాన కార్యదర్శి ధూళిపా ల రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శులు పులిజాల రమణ, ముడుంబ వెంకట ప్రసాద్, బొబ్బిళ్ల పాటి శేషగిరి రావు, కోశాధికారి భువనగిరి శ్యామ సుందర్, సంఘ సభ్యులు ఇతర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ, వైజ్ఞానిక అవగాహన అవసరం



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 07, ప్రభాతవార్త :

విద్యార్థులకు చదువులో భాగంగా శాస్త్రీయ వైజ్ఞానిక అవగాహన ఎంతో అవసరమని ఎంఈఓ భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్ర వారం హుజూర్ నగర్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ల స్థాయి చెకుముకి 2025 పోటీల ప్రశ్న పత్రాన్ని ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు మహబూబ్ జాని తో కలిసి సంయుక్తంగా ప్రారంభించి న సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో సమూల మార్పులకు రేపటి భవిష్యత్తుకు అనేక ఆవిష్కరణలకు మూలం గా మారాలని విద్యార్థు లను చైతన్య పరిచారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయు లు సిరికొండ వెంకటయ్య, వేము ల శ్రీనివాస్ జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు విద్యా ర్థులు పాల్గొన్నా రు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో దంత వైద్య శిబిరం దంత శిబరం



కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :

కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో దంత వైద్య శిబిరమును శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగావిద్యార్థినిలకు వైద్యులు దంత పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మం దులు పంపిణీ చేశారు.డెంటల్ డాక్టర్ సూరజ్ కుమార్ గౌడ్,స్థానిక డాక్టర్ శిరీ పరీక్షలు నిర్వహించి మందులను పంపి ణీ చేసి దంతాల సంరక్షణకు తీసుకోవా ల్సి న జాగ్రత్తలను వారికి వివరించి చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో హెచ్ హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,ఎంపీహెచ్ఎ బి.వెంకటరమణ,ఉష,ఆశ్రమ స్కూల్ ఏఎన్ఎం అశ్విని,ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

## వందేమాతరం గీతాలాపనలో డాక్టర్ నెల్లూరి

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష, హెచ్ ఈ ఒ కే.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భం గా డాక్టర్ చందన మాట్లాడుతూ.. కోట్లాది భారతీయులకు స్ఫూర్తినిచ్చిన వందేమాత రం గేయానికి నేటితో 150 ఏళ్ల పూర్తయ్యాయని ఆమె తెలిపారు.

## యువతిని వేధిస్తున్న ఆర్ఎంపిపోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవా

బ్లాక్ మెయిల్ చేస్తూ వేధిస్తున్న ఆర్ఎంపి పై మండల పరిధిలోని రేలకాయలపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి శనివారం కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది వివరాలు ఇలా ఉన్నాయి ఏన్కూరు గ్రామానికి చెందిన ఓ ఆర్.ఎం.పి కొంతకాలంగా వైద్యం అందించేందుకు అదే గ్రామంలో నివాసం ఉంటున్నాడు. వృత్తిలో భాగంగా యువతితో పరిచయం ఏర్పర్చుకున్నాడు.ఈ క్రమంలో ఆమెతో సన్నిహితంగా ఉండి దిగిన ఫోటోలను తీసుకున్నాడు. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకొని యువతికి చూపిస్తూ పెళ్లి చేసుకోవాలని లేదంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బ్లాక్ మెయిల్ కి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి యువతి వ్యక్తిగత పనులకు వెళ్లే క్రమంలో కూడా ద్విచక్ర వాహనంపై వెంటపడుతూ వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో వేధింపులు తట్టుకోలేక యువతి తన కుటుంబ సభ్యులకు తెలపడంతో స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారుఈ విషయంపై కారేపల్లి ఎస్సై గోపి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## సామూహికం గా వందేమాతరం గీతం ఆలాపన

కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:



టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహికంగా వందేమాత రం గీతాన్ని ఆలపించారు. బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రాసి 150 సంవ త్సరములు పూర్తయిన సందర్భంగా గ్రా మస్తులు,డ్వాక్రా మహిళలు,వైద్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బం ది గ్రామ కూడలిలో వందేమాతరం గీతా న్ని పాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.వీరన్న,ఉపాధ్యా యులు సపావట్ కిషన్,జి.హేమ,పంచా యతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్,అంగ న్వాడి టీచర్లు భారతి,కౌసల్య,హెల్త్ అసిస్టెంట్ జి.రాంబాబు,ఏఎన్ఎం చిన్ని, వివో అధ్యక్షురాలు బుజ్జి,గ్రామదీపిక ప్రమీల,గ్రామస్తులు రాము, నాను,నరేష్, అమీనా,సుధాకర్ తదితరులు పాల్గొన్నా రు.స్వతంత్ర ఉద్యమకారుల గుండెల్లో స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరంఅని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## షైన్ హై స్కూల్‌లో నిర్వహించిన చెకుముకి సైన్స్ ఎగ్జామ్...

బోనకల్, ప్రభాతవార్త :



స్థానిక షైన్ హై స్కూల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి టెస్ట్ శుక్రవారం నిర్వహించారు.. ఈ ఎగ్జామ్ 8వ, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు... కరెస్పాండంట్ అన్సార్ పాషా స్కూల్ కి వచ్చిన చెకుముకి టెస్ట్ పోస్టర్ ని విడుదల చేసారు. క్వశ్చన్ పేపర్స్ సీల్ ని తెరచి సంబంతిత సబ్జెక్టు టీచర్స్ కి అందించారు..ఈ పరీక్ష 2 గంటల నుంచి 3గంటల వరకు నిర్వహించారు... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ చెకుముకి ఎగ్జామ్ అనేది పిల్లలలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంత గానో దోహదపడుతుందని,అందులోని ప్రశ్నలు పిల్లలను ఆలోచింపచేసే విధంగా ఉన్నాయని,ఈ పరీక్ష నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక, ఖమ్మం వారిని అభినందించారు..ఈ పరీక్ష కరెస్పాండంట్ అన్సార్ పాషా, ప్రిన్సిపాల్ శ్వేత, సంబంధిత అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వెంకట్,నాగుల్ మీరా,ప్రసీత,శాంతా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శాంతి నిలయంలో అన్నదానం



**బోనకల్, ప్రభాతవార్త :** గోవిందాపురం (ఏ )గ్రామానికి చెందిన రోళ్ళకంటి లెయాన్సిక సెసిరో ఫస్ట్ బర్త్ డే సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల శాంతి నిలయంలో అన్న వితరణ చేసిన గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన రోళ్లకంటి రమేష్ సునీత దంపతులు శాంతి నిలయం సిస్టర్స్ లెయాన్సక సెసిరో ను ఆశీర్వదించి రమేష్ సునీత దంపతులకు అభినందనలు తెలియజేశారు ఇటువంటి మంచి కార్యక్రమాలను చేయాలని రోళ్ళకంటి రమేష్ సునీత దంపతుల కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రోళ్ళకంటి రమేష్ సునీత కుటుంబ సమేతంగా బంధుమిత్రులు తో పాల్గొన్నారు

## జానకీపురం గ్రామ పంచాయతీకి బీరువా వితరణ



**బోనకల్ ప్రభాతవార్త:** బోనకల్ మండలం లోని జానకిపురం గ్రామానికి చెందిన బుల్లెపోగు సురేష్.నరేష్ ఇద్దరూ అన్నదమ్ములు వారి తల్లిదండ్రులు బుల్లె పోగు రత్తయ్య. బుల్లె పోగుమారతమ్మల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రామపంచాయతీకి బీరువా వితరణ చేశారు తల్లిదండ్రుల గౌరవార్థం గ్రామపంచాయతీకి కార్యాలయానికి.బీరువా వితరణ చేయడం పట్ల పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు మరియు నాయకులు వారిని అభినందించారు.

## 150 వసంతాలు పూర్తి చేసుకున్న, గొప్ప విశిష్టత కలిగిన వందేమాతర గీతాన్ని ఆలపించిన షైన్ హై స్కూల్ విద్యార్థులు



**బోనకల్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈరోజు షైన్ స్కూల్ మానేజ్మెంట్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, వందేమాతర గీతం యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను వివరించారు... ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వం వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో వందేమాతరం గానం

ముదిగొండ, ప్రభాతవార్త నవంబర్ 7:



దేశభక్తి గీతం వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ సునీత ఎలిజబెత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ లక్ష్మి ్మ, ఆర్.ఐ.లు కళ్యాణి, జానీమియా, సిబ్బంది జానీ,హారిక, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.అందరూ కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాలను ప్రదర్శించారు. వందేమాతరం గీతం దేశ చైతన్యానికి చిహ్నమని తహసీల్దార్ సునీత ఎలిజబెత్ తెలిపారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

### - పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వేడుకలు

ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్ 7:



1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తి మూలమని, దేశభక్తి చిహ్నమని అన్నారు. ఈ గీతం మనందరిలో దేశప్రేమను నింపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు నల్లరిబ్బన్లతో నిరసన

కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త




కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న 60 పాఠశాలలో 152 ఏజెన్సీలు గత 20 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారు కానీ 2024 డిసెంబర్ నుంచి బిల్లులు వేతనాలు కోడిగుడ్డు బిల్లులు అందక 10 నెలలు గడుస్తున్న ప్రభుత్వం అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కనుక శుక్రవారం నుంచి బిల్లు, బకాయలు నూతన బకాయిలు పడే వరకు నల్ల రిబ్బన్లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. భోజనాలు నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఏజెన్సీని నిర్వహిస్తూ విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నామని ఈ విధంగా బిల్లులు ఆలస్యం కావడంతో అప్పులు పాలై మధ్యాహ్న భోజనం అందించక నానా కష్టాలు పడుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 10,000 వేతనం ఇవ్వాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను అందించాలని కోడిగుడ్డు బిల్లులు అల్పాహారం బిల్లులు తక్షణమే అందించాలని రోజువారి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు, మధ్యాహ్న భోజనం జిల్లా నాయకులు పాగా సత్యవతి , కంభంపాటి వెంకటలక్షి ్మ ,కళావతి అప్పమ్మ ,కృష్ణకుమారి బండి ఊహ,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బోధనకు ఆటంకంగా మారుతున్న ప్రత్యక్ష రివ్యూ మీటింగ్‌లు

### - ఆన్లైన్ జూమ్ విధానంలో మీటింగ్లు నిర్వహించాలని పి ఆర్ టి యు డిమాండ్

మధిర నవంబర్ 7 ప్రభాతవార్త :



ప్రత్యక్ష సమీక్ష సమావేశాల పేరుతో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సమావేశాల వలన విద్య బోధనలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని పి ఆర్ టి యు యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డిమధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలె సుధాకర్ సమావేశంలో మాట్లాడుతూ,టెక్నాలజీతో ప్రపంచం పరుగెడుతుంటే ఖమ్మం జిల్లా ఉపాధ్యాయులు రివ్యూ మీటింగ్ లో ప్రత్యక్షంగా పాల్గొనడానికి ఖమ్మం పరుగెత్తాల్సి రావటం శోచనీయమన్నారు. రివ్యూ మీటింగ్ లను ప్రత్యక్షంగా కాకుండా జూమ్ ద్వారా ఆన్లైన్ లో నిర్వహించాలని కోరారు.మధిర ఎర్రుపాలెం,వేంసూరు, సత్తుపల్లి ,తిరుమలాయ పాలెం, సింగరేణి మండలాల నుండి ఒక్కరు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో మధ్యాహ్న భోజనం పిల్లలకు పెట్టి ఖమ్మం రివ్యూ మీటింగ్ కు రావడం చాలా కష్టతరముగా ఉన్నదన్నారు. తరచూ రివ్యూ మీటింగ్ ల పేరుతో ఖమ్మం వెళ్లడం తో విద్యాబోధన కుంటుపడుతున్నదన్నారు.అనేక సందర్భాలలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఉపాధ్యాయ సంఘాలు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయమై దృష్టి సారించి జూమ్ మీటింగ్ లాంటి వాటితో సమీక్ష సమావేశాలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి.రవికుమార్ మండల బాధ్యులు పిల్లి నరసింహారావు, జమీర్, అప్పారావు,శాంత బాబు, మల్లెల శ్రీనివాస్ తెల్ల మేకల శ్రీనివాసరావు, ఎం.బాబు రాజా డి. శ్యామలరావు, చేడే సతీష్ అజయ్ కుమార్ ఎం.నాగేశ్వరరావు, జ్యోతి టి.అనసూయ తదితరులు ఉన్నారు.

# సింగరేణి యాజమాన్యం గైర్హాజరు సర్క్యులర్ రద్దు చేయాలి

**- మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:**

సింగరేణి లో గైర్హాజరు సర్క్యులర్ కార్మిక వారి కుటుంబ సభ్యుల్లో గుండె దడ పుట్టిస్తుందని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అయన శుక్రవారం స్థానిక టీబీజికెఎస్ కార్యాలయం లో విలేకర్ల తో మాట్లాడారు. చీకటి గనులు విషవాయువుల మధ్య ఆక్సిజన్ సరిగా అందని ప్రదేశాల్లో ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసే కార్మికుల శ్రమను గుర్తించి సింగరేణి యాజమాన్యం మానవీయ కోణంలో ఆలోచించి, ఏడాదికి 100 మస్టర్ లు పూర్తి చేసే నిబంధన పెట్టిందన్నారు. నేడు ఆ మానవత్వం మరచి 150 మస్టర్ లు చేసే కఠినమైన నిబంధన సర్క్యులర్ లు తీసుక వచ్చి కార్మిక మెడకు చుట్టడం ద్వారా కార్మికులు వారి కుటుంబ సభ్యులు విపరీతమైన భయాందోళనలకు గురి అవుతున్నారని ఈ విధానాన్ని యావత్ సింగరేణి కార్మిక లోకం వ్యతిరేకిస్తోందని కార్మికులకు గుదిబండగా మారిన కఠినమైన ఈ సర్క్యులర్ ను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. నెలలో ఉపరితలంలో 20 మస్టర్ లు, అండర్ గ్రౌండ్ లో 16 మస్టర్ లు తక్కువ నమోదు చేసిన కార్మికులు మనోధైర్యం కోల్పోయే విధంగా యాజమాన్యం వ్యవహరించడం సరికాదని తెలిపారు.. గతంలో 100 మస్టర్ లు మూడేళ్ల వరకు లేకపోతే డిస్మిస్ చేసే వారిని ఇప్పుడు ఏడాదికి 150 మస్టర్ లు తక్కువగా ఉంటే వార్నింగ్, చార్జీ షీట్ లు, ఇంక్రిమెంట్ ల కోత పెట్టడం కార్మికుల్లో భయాందోళన వ్యక్తం అవుతుందని తెలిపారు. ఈ నూతన హాజరు శాతం విధానాన్ని స్వాగతిస్తున్నామని గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చెబుతూనే అదే కార్మిక సంఘాల నాయకులు మరల కార్మికుల మెప్పు కోసం ధర్నాలు వినతి పత్రాలు అందిస్తున్న దుర్మార్గపు చర్యలను కార్మిక లోకం గమనిస్తున్నారని వారికి కర్రు కాల్చి వాత పెట్టె రోజులు అతి దగ్గరలో ఉన్నాయని తెలిపారు. అత్యంత అధునాతనమైన సాంకేతికతను ఉపయోగించుకొని మిషనరీల ద్వారా బొగ్గు వెలికితీత పనులు చేపట్టే యాజమాన్యం బ్రిటిష్ కాలం నాటి పాత పద్దతి పనులకు స్వస్తి పలకాలన్నారు. ఈ సమావేశం లో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేష్ బాబు, ముకేశ్ కుమార్ మురళీ కృష్ణ, జంగం రాజ్ కుమార్, మస్తాన్, ఇమ్రాన్, నరేష్, నరేందర్, ప్రసాద్, శ్రీనివాస్లు పాల్గొన్నారు.




## వసతి గృహంలో హెల్త్ క్యాంప్...

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:**

మణుగూరు పీహెచ్ సి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంజే పి టీబీసీ గర్ల్స్ స్కూల్ బాలాజీ నగర్ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం వారి రుగ్మత లను బట్టి మందులు అందజేశారు. పిల్లల్లో ఎక్కువగా చర్మ సంబంధమైన స్కేబీస్ , డెర్మటైటిస్, కాన్స్టిపేషన్ వంటి సమస్యలు ఉన్నాయి. కొందరిని హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు డాక్టర్ సునీల్ తెలిపారు. తొలత సూచనలు చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, లో తడి దుస్తులు ధరించరాదని, ఒకరి దుస్తులు, మరొకరు ధరించరాదని, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణ, అనసూర్య , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా)**

**మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 07:**

అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు లోని స్థానిక పార్టీ కార్యాలయంలో బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సమ సమాజం కావాలని, ధనిక, పేద బేధం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలలు కని అందుకోసం తమ జీవితాలను త్యాగం చేసి ఎంతోమంది అమరవీరులయ్యారని అన్నారు. అమరులు ఏ ఆశయం కోసం అయితే పోరాడి అమరులయ్యారో ఆ ఆశయ సాధన కోసం మనమంతా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కాంపాటి పృథ్వీ, నాయకులు సంజీవరెడ్డి, జానయ్య, మిట్టపల్లి రాజేందర్ మల్లెల, రామయ్య జే. యాకయ్య, సతీష్, నరసింహారావు, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖాసింకు నేస్తం చేయూత

**బూర్గంపహాడ్ ,నవంబర్ 8, ప్రభాతవార్త:**

మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంజనాపురం గ్రామం కు చెందిన షేక్ ఖాసీం, వయస్సు 40 సం,,కు రూ 8,000/ ఆర్థిక సహాయం అందించారు.ఇతనది నిరుపేద కుటుంబం కావడంతో కూలీ పనులకు వెళ్ళేవాడు .ఇతనికి బార్య ,కుమారుడు,కుమార్తె, తల్లి అబిదా వున్నారు.ఇతను కూలి పని చేస్తేనే పూట గడవని పరిస్థితి వారిది .గత నెల రోజుల క్రితం తమ్ముడు చనిపోవడంతో మనస్థాపం కు గురైన ఖాసీం అనారోగ్యంగా ఉన్న పట్టించుకోలేదు.దీనితో తన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ప్రైవేటు హాస్పిటల్ కు తీసుకు వెళ్ళడం జరిగింది.అక్కడ వైద్య పరిక్షలు నిర్వహించగా గుండె,ఊపిరితిత్తులు సంబధిత వ్యాధులతో సరిగా శ్వాస తీసుకోలేక పోతున్నాడని వెంటనే వెంటిలేటర్ పై చికిత్సా అందించాలని, సుమారుగా 6 లక్షలు వరకు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది.దీనితో ఖాసీం కుటుంబ సభ్యులు ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితి లో ఉండగా,వారి పరిస్థితి తెలిసిన గ్రామస్తులు తమ వంతు సహకారం అందించడంతో పాటుగా ఆపదలో వున్న ఖాసీం కు సహాయార్థం అని ఒక వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసారు.ఈ విషయం గ్రామస్తులు నేస్తం ట్రస్ట్ దృష్టికి తీసుకురావడం తో ,ఖాసీం ఆరోగ్య పరిస్థితి గురించి అతని స్నేహితులను వివరణ కోరగా ఆరోగ్య పరిస్థితి ఇంకా ఏమి మెరుగు పడకపోవడంతో ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించె స్తోమత లేక భద్రాచలం లోని ఏరియా ఆసుపత్రి లో జాయిన్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.గ్రామస్తుల సహకారం తో పాటుగా,అప్పు తెచ్చి మరి వైద్యం చేయించిన తన కుమారుడు చావు బ్రతుకు మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని కన్నీరు ,మున్నీరుగా విలపిస్తున్నా షేక్ అబిదా ను,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ 8,000/ ఆర్థిక సహాయం ను అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి,గౌరవ సలహాదారులు సంకా సురేష్ ,సభ్యులు ఆవుల నాగార్జున, డి బాలనారాయణ రెడ్డి, గ్రామస్తులు ఆరుట్ల రాఘవ చారి పాల్గొన్నారు.



# రహదారి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలి: గోపిరెడ్డి

**బూర్గంపహాడ్, నవంబర్ 8, ప్రభాతవార్త:**



సిఎస్ఆర్ నిధులతో పూర్తిస్థాయి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ , సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ) నిధులతో జిల్లా, నియోజకవర్గానికి తక్షణమే విడుదల చేసి పినపాక నియోజకవర్గం లో ఉన్న రహదారులు మరమ్మతు లు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల సీనియర్ నాయకులు మేడగం లక్ష్మి నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహ రావు, ఉద్యమం కారుడు పొడియం నరేంద్ర,బీసీ సెల్ నాయకులు వీరరాజు, ఎస్సీ సెల్ నాయకులు సాలయ్య, సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి,బాలి రెడ్డి,బురం శ్రీను, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,బానోత్ శ్రీను,కాకాని రాంబాబు, దార కార్తీక, రంజిత్ మహిళా నాయకులు, రమణ, గుమ్మడి కృష్ణ వేణి, బర్ల బేబీ రాణి, చెక్క నరసింహ రావు, అరుణ్, టిప్పు,ప్రభు దాస్, తోకల శ్రీను కోట జయరాజు,పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు గంగపురి చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్

**- భద్రాచలంలో రహదారి గుంతల పూడ్చివేత**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం తమ మానవత్వాన్ని చాటుకున్నారు.భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కేకే ఫంక్షన్ హాల్, ఏపీ ఆర్ స్కూల్, నన్నపనేని స్కూల్ ముందు ఏర్పడిన గుంతలను పూడ్చే సేవా కార్యక్రమానికి పూనుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కుంజా సంతోష్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు, ఇంకా అనేక కారణాల వలన భద్రాచలంలో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యంగా పట్టణంలోని రాజుపేట ప్రాంతంలో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాహిత దృక్పథంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఇలాంటి చిన్నచిన్న ప్రజా సేవా కార్యక్రమాలను స్థానికులు స్వయంగా చేపడితే తాత్కాలికంగా అయినా కొన్ని సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, పూనెం వీరభద్రం, చినబాబు దొర, బాచినేని రామకృష్ణ, వసుధ ఫౌండేషన్ శ్రీనివాస్ రాజు, ఆవుల సుబ్బారావు, స్టార్ ఫ్లెక్స్ కిరణ్, కృష్ణా శ్రీనివాస్ రావు, బైక్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ భాను, డిపో నాగ, రవి, కుంజా అంజలి, దుర్గ, విజయ, వినోద్, వంశీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం ఉన్నంతవరకు ప్రతిఘటన పోరాటాలు తప్పవు

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పోడుగు నరసింహారావు**



**ఇల్లందు రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త :**

దేశంలో పేదరికం, ఆకలి రాజ్యం ఉన్నంతవరకు ప్రతిఘటన పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీలోని కోటన్న నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత, తాడిత ప్రజల కోసం పోరాటాలు చేసి విప్లవీరుల అమరులయ్యారు అన్నారు. దోపిడీ సమాజం అంతంతో పాటు ప్రజలందరూ కూడు, గూడు నీడతో ఆత్మగౌరవంగా బ్రతకాలన్నదే లక్ష్యం మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతిలాల్, కోటన్న,కాంతారావు, రాంబాబు, వసంతరావు, నాగేష్, రవి, బాబురావు, రమేష్, బిక్షం, నాగేశ్వరరావు, లక్ష్మి ృ, నాగమణి, నాగమ్మ ,భారతమ్మ పాల్గొన్నారు.

# 150 వసంతాల వందేమాతర గేయ వేడుకలు

**- ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు పాఠశాలల్లో సామూహిక వందేమాతర గేయ ఆలాపనలు**



**ఇల్లందు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త:**

స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊ తమిచ్చిన వందేమాతర గేయాన్ని బంకిం చంద్ర చటర్జీ రచించి నేటికీ 150 వసంతాలు పూర్తయింది. 150 వసంతాల వందేమాతర గేయానికి దేశవ్యాప్తంగా ఈరోజు ఉదయం 10 గంటలకు సామూహిక వందేమాతర పూర్తి గేయాన్ని దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో ఏకకంఠంతో గీతాలాపన చేశారు. ముక్తకంఠంతో గేయాన్ని ఆలాపిస్తున్న సమయంలో ఒక్కసారిగా దేశ సమైక్యత సౌభాతృత్వ వెలివేరిసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వందేమాతర గేయాన్ని రచించిన రచయిత గురించి వివరించడం జరిగింది. అయితే ఇప్పటివరకు వందేమాతర గీతం కొంతవరకు మాత్రమే తెలిసిన తరుణంలో ఈరోజు పూర్తి గేయాన్ని పాడటం విశేషం. ఈ సందర్భంగా మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్ యాదగిరి రాంబాబు మాట్లాడుతూ వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణం అన్నారు. ఇప్పటివరకు వందేమాతర గీతం కొద్ది భాగాన్ని మాత్రమే వాడుకున్నామని ఇకపై గేయం పూర్తిగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని విద్యార్థులు అందరూ వందేమాతర గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని తెలిపారు.

# చురుకైన కార్యకర్తని పార్టీ కోల్పోయింది

**- సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు**



**ఇల్లందు, నవంబర్, 7 ప్రభాతవార్త :**

చురుకైన కార్యకర్తను పార్టీ కోల్పోయిందని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అవునురి మధు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోచారంలో సీతారాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని భౌతిక కాయాన్ని సందర్శించి సిపిఐ ఎంఎల్ పార్టీ జెండా కప్పి అమర జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాములు పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే వారిని నేడు అలాంటి వ్యక్తి లేకపోవడం బాధాకరం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల పోరాటం వెలకట్టలేనిది

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**



**ఇల్లందు రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త :**

అమరుల త్యాగం, స్ఫూర్తి, పోరాటం వెలకట్టలేనిదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రొంపేడ్ హాస్టల్ సెంటర్లో అమరవీరుల వర్ధంతి సందర్భంగా కొండ్రు భద్రన్న స్మారక స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోపిడీ సామ్రాజ్యం ఉన్నంతకాలం తిరుగుబావుట ఎగురుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారంగపాణి, చిన్నస్వామి, తొగర సామిల్, శంకర్ పార్వతీ ,వెంకటేశ్వర్లు ,ధనుంజయ్, సురేష్ ,సుక్కమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డ డివిజన్లో ముమ్మర ప్రచారం నిర్వహించిన డాక్టర్ రవి....



**ఇల్లందు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇల్లందు కు చెందిన డాక్టర్ గుగులోతు రవి పార్టీ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని ఏజి కాలనీ లో గడప గడపకు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని స్థానిక ప్రజలను, వ్యాపారస్థులను కోరుణారు.. డాక్టర్ రవి స్థానిక డివిజన్ (ఎస్టీ సెల్ )ఇంచార్జ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు డాక్టర్. రవి. వారితో పాటు ఇల్లందు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నం సత్యనారాయణ, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, బానోత్ రవి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. రవి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు..

# రామారావుపై దాడి అంటే ఎర్ర జెండాపై దాడి..

**- నాటి జలగం వెంగళరావు రోజులు వస్తున్నాయేమో..**

**- అధికారంలో ఉన్నవారు ఓటమి భయంతోనే హత్యలు చేస్తారు..**

**- న్యూ డెమోక్రసీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గాదే మాధవరెడ్డి**

**చింతకాని ప్రభాతవార్త నవంబర్ 7:**



సామినేని రామారావుపై దాడి, హత్య జరగలేదని అది ఎర్ర జెండాపై జరిగిన దాడి, హత్యయేనాని న్యూ డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గాదె మాధవరెడ్డి అన్నారు. చింతకాని మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామంలో హత్యకు గురైన సిపిఎం రాష్ట్ర నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు కుటుంబాన్ని శుక్రవారం గాదె మాధవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 వరకు తాను రామారావు కలిసి ప్రజా ఉద్యమాలలో పనిచేశామన్నారు. 1975 తర్వాత కొన్ని సందర్భాలలో మాత్రమే తామిద్దరం కలుసుకున్నామన్నారు. రైతు ఆత్మహత్యల సందర్భంగా రాష్ట్ర కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల సందర్భంగా కలుసుకున్నామన్నారు. సామినేని రామారావు కు రైతు సమస్యలపై అపారమైన అనుభవం ఉందన్నారు. సామినేని రామారావు హత్య చాలా బాధాకరం, విచారకరం అన్నారు. కమ్యూనిస్టులు ప్రజలకు న్యాయం చేస్తారు తప్ప అన్యాయం చేయరు అన్నారు. అటువంటి కమ్యూనిస్టు నాయకులను హత్యలు చేయడ అంటే ప్రజలను ప్రజలను హత్య చేయడమే అన్నారు. రామారావుని హత్య చేసిన వారు దమ్ము ధైర్యము ఉంటే తామే చేశామని ప్రజల ముందుకు వచ్చి ఒప్పుకోవాలన్నారు. కమ్యూనిస్టులు ఏది చేసినా ప్రజల కోసమే చేస్తారన్నారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది, ప్రజలదేనన్నారు. కమ్యూనిస్టులపై దాడి చేయటమంటే వ్యవస్థలపై దాడి చేయడమే అన్నారు. సామినేని రామారావు హత్య నాటి జలగం వెంగళరావు నియంత్రత్వ పోకడలు ముందుకు వస్తున్నాయోమోనని ఆందోళన కలిగిస్తుంది అన్నారు. అధికారంలో ఉన్నవారు ఓటమి భయంతోనే ఇటువంటి హత్యలకు పాల్పడతారన్నారు. వాస్తవాలు ఆలస్యమైన కచ్చితంగా వెలుగులోకి వస్తాయన్నారు. వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అన్నారు. జలగం వెంగళరావు పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి అన్నారు. సామినేని రామారావు ఏ ప్రజా వ్యతిరేక పని చేశారని హత్య చేశారో హంతకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే కమ్యూనిస్టులు ఐక్య పోరాటాలు చేయవలసిన వాతావరణం కనిపిస్తుంది అన్నారు. ఎర్ర జెండాను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజల పైనే ఉందన్నారు. అది ప్రజల బాధ్యత కూడా. రామారావు ను హత్య చేసింది ఎవరో గ్రామస్తులకు తెలుసునని ప్రస్తుతం భయంతో సత్యం బయటికి రాకపోయినా ఆలస్యంగా నైనా అది ప్రజల నోట నుంచి బయటకు వస్తుంది అన్నారు. రామారావు హత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని లేకపోతే ప్రజలే తగిన సమయంలో తగిన విధంగా సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి రాచబంటి రాము, సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, కొండ్రు జానకిరామయ్య, గడ్డం కోటేశ్వరరావు, కాటబత్తిని వీరబాబు, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు